
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 02, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 02 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదు

### బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు

- ★ కేరళలో ప్రచారంలో రేవంత్ రెడ్డి
- ★ కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరు
- ★ బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారు
- ★ కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారు
- ★ కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చింది
- ★ ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయే



హైదరాబాద్: కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని ఆయన విమర్శించారు. కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మిగతా..2లో



## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం...

- ●నేడు రాజ్యసభ ముందుకు బిల్లు
- ●కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు
- ●తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్
- ●ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత
- ●"అమరావతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణమైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధాని"

## హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా..

- ●రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి
- ● భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు
- ●హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం
- ●ఐదు జీ+3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా



హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి

- ●చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు



## అమరావతిపై చంద్రబాబుది డ్రామా..

## ఇదే మా ప్లాన్ బీ

అమరావతి.. అవినీతి రాజధాని

'ప్లాన్ బి' పేరుతో 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు

మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ ఈ రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు

అమరావతిలో కేవలం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ వంటి కనీస వసతులకే ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చవుతుంది

ఈ లెక్కన 50,000 ఎకరాలకు రూ.1 లక్ష కోట్లు, లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయి

అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిని రూ.2 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణంగా అభివర్ణించిన మిగతా..2లో

## ఆయనకు ఒక్క తెలుగు ఎంపీ అయినా

### ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారు

ఎంపీలంతా తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలి

రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారు

ఆయన మాట్లాడుతున్నప్పుడు రాష్ట్రం నుంచి గెలిచిన ఒక్క ఎంపీ కూడా మద్దతుగా నిలబడకపోవడం తెలుగుగడ్డ చేసుకున్న దౌర్భాగ్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, మిగతా..2లో

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు.. నిర్దోషిగా తేల్చడాన్ని సవాలు చేసిన ఈడీ



### కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

ఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈడీ జారీ చేసిన సమన్లకు ఆయన మిగతా..2లో

## నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు




ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ

గ్రామ పంచాయతీలకు రూ.619 కోట్లు విడుదల

గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నాం

ప్రతి గ్రామసభలో విధిగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తాం

హైదరాబాద్: ప్రభుత్వ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. సర్పంచులు, మిగతా..2లో

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు: కిషన్ రెడ్డి



- ●అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ
- ●సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడింది
- ● కేంద్రంలోని కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించాం




### వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు

## రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

- ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుంది
- 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లు
- వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది
- ఈ లక్ష్య సాధనలో సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఇచ్చే దిశలో ఇప్పటికే రూ.57 వేల కోట్లను అందజేసినట్లు వెల్లడి

హైదరాబాద్: ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని, దానికి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకమే నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు మిగతా..2లో



### ఒకే ఒక రాజధాని...

## అమరావతికి ఇక తిరుగులేదు


- ★ స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి.
- ★ ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవం
- ★ ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం
- ★ గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మిగతా..2లో

## హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది

### కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోంది

- ★ పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.1300 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చింది
- ★ గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం
- ★ ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు
- ★ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోంద్దు
- ★ అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం
- ★ సుపరిపాలన - చేనేతలకు వరం



అమరావతి: వైసీపీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోందని, కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా మిగతా..2లో

### మేం రాజకీయాలు చేయడం లేదు...

## మేం కోరేది ఒక్కటే: పురందేశ్వరి



➤ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలి

## భారత్ మార్కెట్‌పై అమెరికా పెత్తనం చెల్లదు
### రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్

ఢిల్లీ: భారత్, రష్యా మధ్య చమురు వాణిజ్యం విషయంలో అమెరికా అనవసరంగా ఒత్తిడి తెస్తోందని, ఈ చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. భారత్ ఎల్లప్పుడూ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్నే అనుసరిస్తోందని, బయటి శక్తుల ఒత్తిడులను తిరస్కరించడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... భారత మార్కెట్‌లో రష్యాకు అడ్డంకులు సృష్టించేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని అలిపోవ్ అన్నారు. అంతర్జాతీయ రాజకీయాల్లో ఇలా ఒత్తిడి తీసుకురావడం, వ్యాపార సంబంధాలను దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. "అంతర్జాతీయంగా వ్యాపారం చేసే విధానం ఇది కాదు. భారత చమురు మార్కెట్‌పై అమెరికా ఒత్తిడిని మేము తిరస్కరిస్తున్నాం. భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించడాన్ని మేం ఎంతో అభినందిస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో రష్యా, భారత్ మధ్య సంబంధాలు, ముఖ్యంగా ఇంధన రంగంలో మరింత బలపడ్డాయని అలిపోవ్ తెలిపారు. రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులు గణనీయంగా పెరిగాయని ఆయన గుర్తుచేశారు. "ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను విస్తరిస్తున్నాం. ఇరు పక్షాల ప్రయోజనాల కోసం ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని ఆయన వివరించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లలో తీవ్ర అస్థిరతకు అమెరికా అనుసరిస్తున్న "చమురు అంతరాయ దౌత్యమే" కారణమని ఆయన పరోక్షంగా విమర్శించారు. అయితే, రష్యా-భారత్ మధ్య వాణిజ్యం, ముఖ్యంగా చమురు వ్యాపారం అభివృద్ధి పథంలోనే కొనసాగుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ఏడాది ప్రధాని మోదీ రష్యాలో పర్యటిస్తే మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని అలిపోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య ఏటా శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించే సంప్రదాయం ఉందని, గతేడాది డిసెంబర్‌లో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటించారని గుర్తు చేశారు.

### హత్య బెదిరింపుల మధ్య జనంలోకి
## ఇరాన్ అధ్యక్షుడు.. అమెరికాకు హెచ్చరిక

ఢిల్లీ: ఇరాన్‌లో అరుదైన దృశ్యం కనిపించింది. దేశాధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మంగళవారం ఓ ర్యాలీలో నేరుగా ప్రజల మధ్యకు వచ్చారు. హత్యాయత్నాల ముప్పు పొంచి ఉన్నప్పటికీ, కఠిన భద్రతా ఏర్పాట్లు కూడా లేకుండా వారు జనంలో కలిసిపోవడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. "ఇస్లామిక్ రిపబ్లిక్ డే" వేడుకల్లో భాగంగా టెహ్రాన్ వీధుల్లో జరిగిన ఈ ర్యాలీలో అధ్యక్షుడు పెజెష్కియాన్, మంత్రి అరాఘ్చీ ప్రజలతో మాట్లాడుతూ, సెల్ఫీలు దిగుతూ కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రజల మధ్యకు రావడం ద్వారా వారి నుంచి స్ఫూర్తి పొందుతామని, ఈ ఐక్యతను ఆస్వాదించడానికి వచ్చామని మంత్రి అరాఘ్చీ వ్యాఖ్యానించారు. ఇరాన్‌లో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇజ్రాయెల్, అమెరికా కలిసి ఆ దేశ ఉన్నత స్థాయి అధికారులను లక్ష్యంగా చేసుకుని హత్యలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం ఇరాన్ భద్రతా చీఫ్ అలీ లారిజానీ కూడా ఇలాగే బహిరంగంగా కనిపించిన కొన్ని రోజులకే అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే... యూరోపియన్ కౌన్సిల్ అధినేతతో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ మాట్లాడారు. ఈ ఘర్షణకు ముగింపు పలికేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇది అమెరికా, ఇజ్రాయెల్ దాడులు పునరావృతం కావనే గ్యారెంటీ ఇవ్వడం వంటి ప్రాథమిక షరతులను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గతవారం అమెరికా ప్రతిపాదించిన 15 పాయింట్ల ప్రణాళికకు కౌంటర్‌గా ఇరాన్ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ శక్తిమంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని హత్యలు కొనసాగిస్తే, ఇవాళ్టి నుంచి గూగుల్, యాపిల్ వంటి ప్రముఖ టెక్ కంపెనీలపై ప్రతీకార దాడులకు దిగుతామని ప్రకటించింది. దీంతో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

## భారతీయ రైల్వే కీలక నిర్ణయం..
## టికెట్ రిఫండ్ నిబంధనల్లో మార్పులు

ఢిల్లీ: భారతీయ రైల్వే ప్రయాణికులకు ఇది ముఖ్య గమనిక. రైలు టికెట్ల రద్దు, రిఫండ్ విధానంలో కీలకమైన మార్పులు (ఏప్రిల్ 1) నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్త నిబంధనల ప్రకారం, రైలు బయలుదేరడానికి 8 గంటలలోపు కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ప్రయాణికులకు ఎలాంటి రిఫండ్ లభించదు. గతంలో ఈ గడువు 4 గంటలుగా ఉండేది. ప్రయాణానికి 8 గంటల నుంచి 24 గంటల మధ్యలో టికెట్‌ను రద్దు చేస్తే టికెట్ ధరలో 50 శాతం మాత్రమే తిరిగి వస్తుంది. అదేవిధంగా, 24 గంటల నుంచి 72 గంటల ముందు రద్దు చేసుకుంటే 25 శాతం కోత విధించి, 75 శాతం మొత్తాన్ని రిఫండ్ చేస్తారు. ఒకవేళ ప్రయాణానికి 72 గంటల కంటే ముందే టికెట్‌ను రద్దు చేస్తే కేవలం సాధారణ రద్దు ఛార్జీలు మాత్రమే వర్తిస్తాయి. టికెట్ ఏజెంట్లు, దళారులు పెద్ద సంఖ్యలో టికెట్లను బ్లాక్ చేసి, చివరి నిమిషంలో రద్దుచేయడాన్ని అరికట్టేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్లు రైల్వే శాఖ తెలిపింది. దీనివల్ల నిజమైన ప్రయాణికులకు చివరి నిమిషంలో కూడా బెర్తులు అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా దశలవారీగా అమలు కానున్నాయి. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి, తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

### అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం...

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం, ఈ బిల్లు ఆమోదం పొందినట్లు ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లుపై సభలో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్ చేశారు. 2024 జూన్ 2 నుంచి ఈ సవరణ వర్తించేలా బిల్లులో పొందుపరిచారు. ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత లభిస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "అమరావతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణమైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధాని" అని అన్నారు. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, "అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగానే ఉంటుంది" అని స్పష్టం చేశారు. లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లు రేపు గురువారం (ఏప్రిల్ 2) రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. పెద్దల సభలో కూడా ఆమోదం పొందితే, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనుంది. దీంతో గతంలో వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనకు చట్టపరంగా తెరపడినట్లవుతుంది.

## హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా..
### రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి

హైదరాబాద్: హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసి, నకిలీ నోటరీ పత్రాలతో ఇతరులకు ప్లాట్లుగా విక్రయించారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఐదు జీ+3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి. అయితే, మరో రెండు భవనాల్లో కొన్ని కుటుంబాలు నివసిస్తుండటంతో మానవతా దృక్పథంతో వాటిని కూల్చివేయలేదు. గతంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈ కబ్జాదారులకు నోటీసులు జారీ చేసినా వారు పట్టించుకోలేదు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులతో హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాలను నిర్ధారించుకున్న తర్వాత ఈ చర్యలు చేపట్టారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రూ.60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాల ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు
## తెలంగాణ బీజేపీ మద్దతు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు తెలుపుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ జరిగింది. లోక్ సభలో కేంద్ర హోంశాఖ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1969లో కాంగ్రెస్ పార్టీ 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపిందని ఆరోపించారు. జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. చివరి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా 1200 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నేడు ఏడు ఎయిర్ పోర్టులు ఉన్నాయని, తెలంగాణలో కేవలం ఒకే ఒక్క విమానాశ్రయం ఉందని అన్నారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ఆరోపించారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పోటీతత్వంతో అభివృద్ధి కావాల్సి ఉందని అన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా అమరావతిని రాజధానిగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ తరఫున అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదు

మొదటి పేజి తరువాయి

కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరని అన్నారు. బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారని వ్యాఖ్యానించారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ ఓటు బ్యాంకును ఎల్డీఎఫ్‌కు బదిలీ అయ్యేలా చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావడానికి అవకాశమే లేదని అన్నారు. ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయేనని అన్నారు.

### మేం రాజకీయాలు చేయడం లేదు...
## మేం కోరేది ఒక్కటే: పురందేశ్వరి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలని, ఇది రాష్ట్రానికే గర్వకారణం కావాలని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అమరావతి అనేది కేవలం రాజధాని కాదని, అదొక విశ్వాసం, త్యాగం, సామాజిక ఒప్పందం అని ఆమె అభివర్ణించారు. అమరావతి అంశం ఒక వివాదం కాదని, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఇదొక పరీక్ష అని పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం, రైతుల గౌరవం కోసం, ప్రజల కోసం అమరావతిని నిలబెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. మేము ప్రత్యేక హోదా అడగడం లేదు.. మేము రాజకీయాలు చేయడం లేదు... మేము కోరేది ఒక్కటే... న్యాయం, స్థిరత్వం, రైతుల విశ్వాసానికి గౌరవం అని ఉద్ఘాటించారు. 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 34,000 ఎకరాల భూమిని ఇచ్చారని, ఈ 'ప్రజల రాజధాని' దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. రైతుల త్యాగాన్ని వృథా కానివ్వకూడదని, వారి 1600 రోజుల నిరసన ప్రజాస్వామ్య స్ఫూర్తికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయం పూర్తిగా అవివేకపూరితమైనదని పురందేశ్వరి తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ప్రకారం రాజధాని అంశం పార్లమెంట్ పరిధిలోకి వస్తుందని ఆమె స్పష్టం చేశారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో తీవ్ర అన్యాయానికి గురైన ప్రజలు ఇప్పుడు స్థిరత్వం, న్యాయం మాత్రమే కోరుకుంటున్నారని వివరించారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే భారీగా నిధులు కేటాయించిందని పురందేశ్వరి తెలిపారు. క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కి రూ.1500 కోట్లు, రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌కు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. వీటితో పాటు హడ్కో (సఖణజా) ద్వారా రూ.11,400 కోట్లు, ప్రపంచ బ్యాంకు సహకారంతో మరో రూ.15,000 కోట్ల నిధులు సమీకరించేందుకు మార్గం సుగమమైందని చెప్పారు. ఈ నిధులు అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు బలమైన పునాది వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

### అమరావతిపై చంద్రబాబుది డ్రామా..
# ఇదే మా ప్లాన్ బీ

మొదటి పేజి తరువాయి

రూ.2 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణంగా అభివర్ణించిన ఆయన, దీనికి ప్రత్యామ్నాయంగా 'ప్లాన్ బి' పేరుతో 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ ఈ రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చని ఆయన సూచించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

**ఏమిటీ 'మావిగన్' ప్లాన్?**

జగన్ వివరించిన 'మావిగన్' ప్రణాళిక ప్రకారం, మచిలీపట్నం నుంచి విజయవాడ (70 కి.మీ.), విజయవాడ నుంచి గుంటూరు (40 కి.మీ.) వరకు విస్తరించి ఉన్న 110 కిలోమీటర్ల కారిడార్‌ను రాజధాని ప్రాంతంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో ఇప్పటికే 35-40 లక్షల జనాభా నివసిస్తోందని, జాతీయ రహదారి వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అమరావతికి ప్రతిపాదించిన రూ.2 లక్షల కోట్లలో కేవలం 10% నిధులు, అంటే రూ.20,000 కోట్లతో ఈ ప్రాంతంలో రింగ్ రోడ్లు, ఇతర అనుసంధాన మార్గాలు ఏర్పాటు చేస్తే, ఇది సహజంగానే ఒక మెగాసిటీగా, అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ఆయన వివరించారు. తన హయాంలో మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభించామని, దానివల్ల ఈ ప్రాంతానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో అవినీతికి ఆస్కారం తక్కువ కాబట్టే, ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రణాళికను పక్కన పెట్టిందని ఆరోపించారు.

**అమరావతి.. అవినీతి రాజధాని**

అమరావతిని 'అవినీతి రాజధాని'గా జగన్ అభివర్ణించారు. చంద్రబాబు ప్రభుత్వమే కేంద్రానికి, బ్యాంకులకు ఇచ్చిన లెక్కల ప్రకారం, అమరావతిలో కేవలం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ వంటి కనీస వసతులకే ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ఈ లెక్కన 50,000 ఎకరాలకు రూ.1 లక్ష కోట్లు, లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయని, ఇది రాష్ట్రాన్ని దివాళా తీయించడానికేనని విమర్శించారు. చంద్రబాబు తన గత, ప్రస్తుత పాలనలో కలిపి ఏడేళ్లలో కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఈ వేగంతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందని ప్రశ్నించారు. నిర్మాణ వ్యయాల్లో భారీ అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు నక్షత్రాల సౌకర్యాలతో ఫ్లాట్ నిర్మించడానికి చదరపు అడుగుకు రూ.4,500 ఖర్చయితే, అమరావతిలో రూ.11,000 నుంచి రూ.14,000 వరకు చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక, భూమి, జీఎస్టీ మినహాయింపులు ఇస్తున్నా ఇంత భారీ వ్యయం ఎందుకని నిలదీశారు. టవర్ల నిర్మాణం, ఫ్లైఓవర్ల వ్యయాన్ని ఇతర నగరాలతో పోల్చి, భారీ వ్యత్యాసాలను ఎత్తిచూపారు. అమరావతిలో కిలోమీటర్ ఫ్లైఓవర్‌కు రూ.170 కోట్లు చూపిస్తుంటే, తన హయాంలో విజయవాడ బెంజ్ సర్కిల్‌లో కేవలం రూ.35 కోట్లతో పూర్తి చేశామన్నారు. ఢిల్లీలోని కొత్త పార్లమెంట్, తెలంగాణ సచివాలయం కన్నా ఏపీ అసెంబ్లీ, హైకోర్టుల నిర్మాణ వ్యయాలు ఎక్కువగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ కుటుంబాలు హైదరాబాద్‌లోనే ఉంటున్నాయని, వారు అమరావతికి కేవలం షటిల్ సర్వీస్ చేస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు సుదీర్ఘకాలం పాలనలో ఉన్న చంద్రబాబు అమరావతికి ఏం చేశారని, రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అమరావతిపై తీర్మానం పేరుతో అసెంబ్లీలో చంద్రబాబు కొత్త డ్రామా ఆడారని, సభను కేవలం తనను, వైసీపీని దూషించడానికి వాడుకున్నారని విమర్శించారు. అమరావతిపై ఉన్న శ్రద్ధ వల్ల విద్యా దీవెన, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా చేయాలన్నదే తమ విధానమని పునరుద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాక అమరావతి కుంభకోణంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, దోషులను శిక్షిస్తామని జగన్ హెచ్చరించారు.

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు..
## నిర్దోషిగా తేల్చడాన్ని సవాలు చేసిన ఈడీ

మొదటి పేజి తరువాయి

ఈడీ జారీ చేసిన సమన్లకు ఆయన హాజరుకాకపోవడంతో దాఖలైన కేసుల్లో ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈడీ తరఫున న్యాయవాది జొహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చినా, ఆయన తరఫున ఎవరూ హాజరుకాలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించడం ద్వారా ట్రయల్ కోర్టు తీవ్రమైన తప్పిదం చేసిందని వాదించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జారీ చేసిన సమన్లు ఆయనకు అందినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం, కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. అలాగే, ట్రయల్ కోర్టు రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. గతంలో పీఎంఎల్ఏ సెక్షన్ 50 కింద ఈడీ జారీ చేసిన ఐదు సమన్లను కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఈడీ రౌస్ అవెన్యూ కోర్టులో ఫిర్యాదు చేసింది. అయితే, ఈ ఫిర్యాదులను విచారించిన అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పరాస్ దలాల్, కేజ్రీవాల్‌పై విచారణ కొనసాగించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ ఆయనను నిర్దోషిగా ప్రకటించారు. ఈ తీర్పునే ఇప్పుడు ఈడీ హైకోర్టులో సవాలు చేసింది. ఇదే సమయంలో ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కూడా హైకోర్టులో విచారణలో ఉంది. ఈ కేసు విచారణను జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం నుంచి మరో బెంచ్‌కు బదిలీ చేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించడం గమనార్హం. విచారణ నిష్పాక్షికతపై తనకు సహేతుకమైన అనుమానాలు ఉన్నాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

## ఒకే ఒక రాజధాని... అమరావతికి ఇక తిరుగులేదు

మొదటి పేజి తరువాయి

ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ, "గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని అన్నారు. రాజధానిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు
## రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

మొదటి పేజి తరువాయి

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి మొదలైన తర్వాత జీరో టికెట్ల మొత్తం రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరుకున్న నేపథ్యంలో ప్రజాభవన్‌లో మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే, బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ వసతి పథకాన్ని ప్రారంభించిందని, దాని రూపంలో ఇప్పటి వరకు 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లకు చేరుకోగా, అంతేమొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం అందజేసి దాన్ని ఆదుకుందని తెలిపారు. వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, వీలైతే ఈ మొత్తాన్ని రూ.లక్షన్నర కోట్లకు చేరుస్తామని ప్రకటించారు. ఈ లక్ష్య సాధనలో సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఇచ్చే దిశలో ఇప్పటికే రూ.57 వేల కోట్లను అందజేసినట్లు వెల్లడించారు. వాటిపై ప్రభుత్వం వడ్డీ భరిస్తూ రూ.1329 కోట్లను చెల్లించిందని, తాజా బడ్జెట్‌లో వడ్డీ కోసం రూ.రెండున్నర వేల కోట్లను ప్రతిపాదించిందని, ఐదేళ్లలో రూ.10 వేల కోట్లను ప్రభుత్వం వడ్డీ మొత్తాన్ని భరిస్తుందని తెలిపారు. ఆర్టీసీకి బకాయిల భారమున్నా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాలు తప్ప సంస్థకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలను కొలిక్కి తెస్తున్నట్లు వెల్లడించారు. ఉచిత ప్రయాణ పథకాన్ని విమర్శించే వారికి, ఆ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలే తిరుగుబాటు ద్వారా సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణ వసతికి సంబంధించి రూ.10 వేల కోట్ల మొత్తాన్ని ఆర్టీసీకి రీయింబర్స్ చేయడానికి గుర్తుగా రూ. 10,000 కోట్ల మెగా చెక్కును మంత్రులు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్, ప్రేమ్‌సాగర్ రావు, మాజీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, ఆర్టీసీ ఈడీలు సీహెచ్.వెంకన్న, ఖుస్రో షా ఖాన్ , రాజశేఖర్, పద్మశ్రీ పురస్కార గ్రహీత సునీతాకృష్ణన్ పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

### హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా
## ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది: సీఎం చంద్రబాబు

అమరావతి: వైసీపీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోందని, కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా వింజమూరులో జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు ఆరోపించారు. 2018-19లోనే తమ ప్రభుత్వం రూ.285 కోట్లతో హార్బర్ నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఆ వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణపట్నం పోర్టును వాణిజ్యపరంగా మార్చినప్పుడు నాటి కాంగ్రెస్ పాలకులు పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు మత్స్యకారులకు ఎన్నడూ అన్యాయం చేయరని భరోసా ఇచ్చారు. ఏపీ జలాల్లోకి తమిళనాడు మత్స్యకారులు వచ్చి వేట చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లకు వేదిక నుంచే చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలపై ఉన్న అభిమానంతోనే తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నెలా రూ.2,750 కోట్లను కేవలం పెన్షన్ల కోసమే వ్యయం చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, పొరుగున ఉన్న తమిళనాడులో కేవలం రూ.1000 మాత్రమే ఇస్తున్నారని పోల్చి చెప్పారు. 'తల్లికి వందనం' కింద గత ఏడాది అందించిన ఆర్థిక సాయాన్ని మళ్లీ జూన్‌లో ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. 'దీపం 2.0' పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, త్వరలోనే పైపులైన్ల ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.1300 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చిందని, గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రామాయపట్నం, దుగరాజపట్నం వంటి పోర్టులు రానున్నాయని తెలిపారు. ఉదయగిరిలో డ్రోన్లు, మానవ రహిత విమానాల తయారీ పరిశ్రమ రాబోతోందని, పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారిందని అన్నారు. ఇఫ్కో సెజ్ ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ మహాయజ్ఞానికి ఎవరు ఆటంకం కలిగించినా సహించేది లేదని, ప్రభుత్వ సేవల్లో లోపాలుంటే ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. డిసెంబరు నాటికి 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, 11,443 పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇందుకోసం రూ.153 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అనంతరం, లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా చేనేతలు సీఎంను నూలు దండతో సత్కరించారు.

## నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

హైదరాబాద్: ప్రభుత్వ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఇందులో పాల్గొననున్నారు. గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. ప్రతి గ్రామసభలో విధిగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు. గ్రామసభల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో; పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామ సభలు నిర్వహించాలని కలెక్టర్లను భట్టి ఆదేశించారు. "గ్రామసభలో మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పేర్లను అందరికీ వినిపించేలా చదవాలి. రైతుభరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సభలో చదవాలి. జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా పథకం అమలు చేయబోతున్న విషయాన్ని తెలపాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం కింద వారంలో మూడు రోజులు గ్లాస్ పాలు, మూడు రోజులు రాగి జావ ఇస్తారని, ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం తెలపాలి. గ్రామానికి ఎన్ని నిధులు విడుదలయ్యాయనేది సభలో ప్రకటించాలి" అని భట్టి తెలిపారు. ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టి గ్రామస్థులందరూ సభలకు హాజరయ్యేలా చూడాలని సీతక్క అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం మంగళవారం తెలంగాణకు 15 ఆర్థిక సంఘం ద్వారా రూ.619.85 కోట్లను విడుదల చేసింది. మరో రూ.వెయ్యి కోట్లు విడుదల కావాల్సి ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు.

### ఆయనకు ఒక్క తెలుగు ఎంపీ అయినా
## మద్దతివ్వకపోవడం ఈ గడ్డ చేసుకున్న దౌర్భాగ్యం: షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలి, స్వలాభం కోసం పనిచేస్తున్న ఎంపీలంతా తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లును కేంద్రం ప్రవేశపెట్టడం తెలిసిందే. దీనిపై జరిగిన చర్చలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికం ఠాగూర్ ప్రసంగించారు. ఈ నేపథ్యంలోనే, తెలుగు ఎంపీలపై షర్మిల విరుచుకుపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. పార్లమెంట్ వేదికగా ఏపీ విభజన హామీల గురించి గళం విప్పిన మాణికం ఠాగూర్‌కు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అయితే, ఆయన మాట్లాడుతున్నప్పుడు రాష్ట్రం నుంచి గెలిచిన ఒక్క ఎంపీ కూడా మద్దతుగా నిలబడకపోవడం తెలుగుగడ్డ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. "మన ఎంపీలకు స్వలాభం మిన్న, రాష్ట్ర ప్రయోజనాలు సున్నా. పేరుకు మాత్రమే వేర్వేరు పార్టీల ఎంపీలు, కానీ అందరూ మోదీకి భజనపరులే. బీజేపీ బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప, 11 ఏళ్లు గడుస్తున్నా హోదా ఏమైందని అడిగే దమ్ము ఒక్కరికీ లేదు" అని షర్మిల ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తామని లిఖితపూర్వకంగా చెబుతున్నా, రాజధాని అమరావతి నిర్మాణానికి సాయం చేయలేమని స్పష్టం చేస్తున్నా ఎంపీలు నోరు మెదపడం లేదని ఆమె విమర్శించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఎన్ డబ్ల్యూ డబ్ల్యూ టి - ఐ ఓ ఎం ప్రాజెక్ట్ బృందంతో సమావేశం ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**



(నేటిశుభోదయ) ఏప్రిల్ 01.:భీమ్ గల్ మండలం బాలాపూర్ గ్రామంలో సోమవారం ఎన్ డబ్ల్యూ డబ్ల్యూ టి - ఐఓఎం ప్రాజెక్ట్ బృందం ఎఎంఆర్సి (మొబైల్ మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్) మొబైల్ వ్యాన్ ద్వార కమ్యూనిటీ సమావేశం నిర్వహించింది, సమావేశంలో, లేబర్ కార్డుల దరఖాస్తులు, ప్రయోజనలపై అవగాహన, ఎంఆర్ సి నిజామాబాదు సేవలు, ప్రవసి హెల్ప్ లైన్ 18005991393 ప్రమోషన్, యువత, మహిళల కోసం నైపుణ్య శిక్షణ సమాచారం పంచుకున్నరు. పిఎంజెజెవై, పిఎంఎస్ బివై పథకల గురించి చర్చించారు. సురక్షిత వలస, లేబర్ కార్డు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవలి. ఎమిగ్రేట్ ఆప్ వీడియో మానసిక సామాజిక సహాయ లైన్ ఇ-పోస్టర్, వాతవరణ మార్పు



సమాచారం గ్రామసర్పంచ్ సమీర్, ఉపసర్పంచ్ మంద గోవర్ధన్, వార్డు సభ్యులు కమ్యూనిటీ సమావేశనికి హాజరై గ్రామ పౌరులు, స్వయం సహాయక బృందం మహిళలు, వలస కుటుంబలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ డబ్ల్యూ డబ్ల్యూ టి - ఐఓఎం ప్రాజెక్ట్ టీం హైదరాబాద్ నుండి, బాలకృష్ణ, వంశీ, శివ పాల్గొనడం జరిగిందిని తెలిపారు.

## విద్యార్థినులకు దుస్తుల వితరణ



కొణిజర్ల, నేటి శుభోదయ ::: కొణిజర్ల మండలం అన్నవరం లోని ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు స్థానిక ఎన్జీవో గా పనిచేస్తున్న శిల్ప దాతల సహకారంతో దుస్తులను వితరణ చేశారు. ఇవేగాక పాఠశాలలోని విద్యార్థులకు ఉచితం గా చిత్రలేఖనం నేర్పించడమే గాక బాలవికాస్ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శిల్ప ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## బిజెపి బలోపేతమే లక్ష్యం

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురభి రవీందర్ రావు**



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఏప్రిల్ 01, 2026.:భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడమే తన ముందున్న లక్ష్యం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు అన్నారు. బిజెపి పార్టీకి క్రమ శిక్షణతో పని చేస్తూ తనకు అప్పగించిన పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయడంతోనే తనకు రెండవసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమించారని అన్నారు. గతంలో సైతం తనకు కార్పొరేటర్ గా పోటీ చేసేందుకు భారతీయ జనతా పార్టీ అధిష్టానం అవకాశం కల్పించిందన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలతో పాటు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తాను ప్రయత్నిస్తాను అన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినందుకు తాను ప్రయత్నిస్తానని తెలిపారు. రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇస్తూ పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతిశక్తివంతమైన నాయకుడని కొనియాడారు. దేశంలో మూడవసారి ప్రధాన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి పేద ప్రజల సంక్షేమానికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. బిజెపి కార్యవర్గ సభ్యునిగా నియమితులైన సురభి రవీందర్ రావు ను పలువురు బిజెపి నాయకులు, అభిమానులు కలిసి అభినందనలు తెలిపారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడిగా సత్యమూర్తి




సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఏప్రిల్ 01, 2026.:తెలంగాణ వాసి వేముల సత్యమూర్తి, 'బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మంగళవారం ముంబైలో ప్రకటించారు. ఈ సందర్భంగా వేముల సత్యమూర్తి మాట్లాడుతూ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటికి పరిష్కారాలను కనుగొనడానికి కృషి చేస్తానని తెలిపారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు కూడా సొంతింటి కల నెరవేర్చేందుకు పడుతున్న తరుణంలో ఎన్నో ఇబ్బందులు ఉనయని నిర్మాణ రంగంలో వారికి కూడా తగిన సలహాలు ఇస్తానని హామీ ఇచ్చారు. 'బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' జాతీయ ఉపాధ్యక్షుడిగా తాను ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ఆయన కృతజ్ఞతలు కూడా తెలియజేశారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో మహిళలకు ఉచిత చీరలు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. 26వ డివిజన్ సుగ్గలవారి తోటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ అర్హులైన మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. డ్వాక్రా సభ్యులే కాకుండా అర్హత కలిగిన ప్రతి మహిళకు చీరలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. నేటి నుంచి నగరంలోని అన్ని డివిజన్లలో ఈ చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఉప మేయర్ ఫాతిమా జోహర ముక్తార్, ఉప కమిషనర్ శ్రీనివాస్, సహాయ కమిషనర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే మెప్మా టీఎంసీ సుజాత,డివిజన్ నాయకులు బొడ్డుబోయిన శ్రీను, కనకరాజు ప్రసాద్, యాకూబ్, బుజ్జి, మాధవి, సైదా, సలీం, మదర్,ఆర్ పి లు తదితరులు హాజరయ్యారు.

## త్రివేణి లో అంధత్వ నివారణ వారోత్సవాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో అంధత్వ నివారణ వారోత్సవాలు సందర్భంగా ప్రముఖ కంటి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నంద నందన్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు దీర్ఘ దృష్టి, హ్రస్వ దృష్టికి సంబంధించి పలు సూచనలు చేశారు అలాగే ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా దృష్టిని పెంచుకోవచ్చని తద్వారా దృష్టిలోపం లేకుండా చూసుకోవచ్చని తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మనకున్న పంచ జ్ఞానేంద్రియాలలో కన్ను అతి






ముఖ్యమైనదని, అలాగే ప్రతి ఒక్కరు కూడా చరవాణి వాడేటప్పుడు స్క్రీన్ టైం తక్కువ చేసుకున్నట్లైతే కంటి చూపు మెరుగవుతుందని తెలియజేశారు. ఈ వారోత్సవాలలో పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10 న 'జై ఎన్టీయార్ జయహో బాలయ్య'

**- మొగిలి ఎంటర్టైన్మెంట్స్ తెలుగు జాతి గుండె చప్పుడు**



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో ఈ నెల 10 న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా జై ఎన్టీయార్-జయహో బాలయ్య శీర్షికన తెలుగు జాతి గుండె చప్పుడు వినిపించబోతోంది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న నందమూరి తారక రామారావు,సినీ హీరో నందమూరి బాలకృష్ణ డూప్ లు ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణ కానున్నారు.అనేక ప్రదర్శనలిచ్చి అశేష నందమూరి అభిమానులచేత కితాబులందుకున్న ఈ డూప్ ల విన్యాసాలు పంచ్ డైలాగులు ఖమ్మం ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని సంస్థ వ్యవస్థాపక అధినేత మొగిలి గుణకర్ తెలిపారు. అదేవిధంగా గాయకులు వీవీరెడ్డి,లక్ష్మీనారాయణ,గణపతిరాజు,రామారావు కావేరి,దాస్,నాగభూషణం,మోజీ లక్ష్మణ్ , భిక్షం, స్వప్న,కీర్తి,స్నేహ,చైతన్య లచే సంగీత విభావరి



నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ నాగసాయి,న్యాయవాది గరికె సంపత్ కుమార్,కమేడియన్ జల్లేపల్లి రమేష్,దర్శకుడు రవితోప్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ కొత్త రుసుములు అమల్లోకి

**..మీసేవ సేవలకు కొత్త రేట్లు పాత చార్జీలతో పోల్చవద్దని సూచన**

**నియోగదారులు సహకరించాలని జిల్లా మీసేవ అధ్యక్ష,కార్యదర్శుల విజ్ఞప్తి.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 01 నేటి శుభోదయ :జిల్లా మీసేవ వినియోగదారులకు ముఖ్య గమనిక రాష్ట్ర ప్రభుత్వ తాజా ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 01 నుంచి మీసేవ సేవలపై కొత్త చార్జీలు అమలులోకి వచ్చాయి.దీంతో గతంలో కంటే ప్రస్తుతం సేవల రుసుముల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.అందువల్ల వినియోగదారులు పాత చార్జీలతో పోల్చి సందేహాలు వ్యక్తం చేయకుండా,ప్రభుత్వం నిర్ణయించిన తాజా రుసుములను చెల్లించి సహకరించాలని జిల్లా మీసేవ అధ్యక్షులు సితారే క్లేవిన్ (రాజ్ ) విజ్ఞప్తి చేస్తున్నారు."మేము నిన్నే అప్లై చేసాం,అంత ఛార్జ్ లేదుడ మా ఫ్రెండ్స్,బంధువులు తక్కువ చెల్లించారుడ"వంటి అపోహలు పెట్టుకోకుండా,తాజా చార్జీలను గమనించి సేవలను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.ఇదే సమయంలో,ఇన్నేళ్లుగా పెంపు లేకుండా ఉన్న మీసేవ సేవల చార్జీలను పెంచినందుకు,రాష్ట్ర ప్రభుత్వానికి మీసేవ కేంద్రాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్త చార్జీలపై స్పష్టత వినియోగదారులు సహకరించాలి"

## ప్రాణాలకు ప్రాణం పోసే వైద్యుడు

**: డాక్టర్ పేర్ల హర్షతేజ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల వెంకటేశ్వర హాస్పిటల్‌లో సేవలందిస్తున్న డాక్టర్ పేర్ల హర్షతేజ్ నిబద్ధత, నైపుణ్యం, సేవాభావం కలిగిన ప్రముఖ వైద్యులు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరే రోగులకు సమయానికి సమర్థవంతమైన చికిత్స అందించి, వారికి కొత్త జీవం ప్రసాదించే అరుదైన వైద్యులలో ఒకరు. రోగుల ఆరోగ్యం పట్ల ఆయన చూపే అపారమైన శ్రద్ధ, బాధ్యతాభావం ఆయనను ఇతరులకంటే ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ప్రజల్లో అపారమైన విశ్వాసం సంపాదించిన ఈయన సేవలు నిజంగా ప్రశంసనీయం.ఇటీవల ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ ఆసుపత్రికి చేరిన మూర్తి ని అత్యవసర చికిత్సతో కాపాడిన ఘటన ఆయన వైద్య నైపుణ్యానికి స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది. మృత్యువు అంచుల నుంచి తిరిగి వచ్చిన మూర్తి భావోద్వేగంతో మాట్లాడుతూ "నన్ను కాపాడింది దేవుడు రూపంలో వచ్చిన హర్షతేజ్ డాక్టర్ అని, ఈ రోజు నేను బ్రతికి ఉన్నానంటే అది ఆయన వల్లే" అని తెలిపారు.ప్రాణాలను కాపాడే ఇలాంటి వైద్యులు నిజంగా భూమిపై ఉన్న దేవుళ్లే అని మూర్తి తెలియజేశారు.

## వైరా నియోజకవర్గంలో విషాదం



వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం, అన్నవరం గ్రామంలో మంగళవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బానోతు వాలి (45 సంవత్సరాలు) జీవనోపాధి కోసం మొక్కజొన్న పెరడు కొయ్యటానికి పొలానికి వెళ్లగా అకస్మాత్తుగా పాము కాటు వేసింది.పాము కాటు తీవ్రంగా ఉండడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయం చేయడాని



ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ దుర్ఘటనతో అన్నవరం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతురాలి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## వీధి కుక్కలకు కొత్త వ్యాధి

**-చర్మ వ్యాధితో బాధపడుతున్న శునకాలు.**

**-ప్రజలలో ఆందోళన.**



ఏన్కూర్, ఎమ్మెస్ గోపాలరావు నేటి శుభోదయ ప్రతినిధి:::వీధి కుక్కల కు కొత్త వ్యాధితో బక్క చిక్కి పోతున్నాయి. ఏన్కూర్ మండల వ్యాప్తంగా కుక్కల పరిస్థితి రోజు,రోజుకు దారుణంగా తయారైంది. కుక్కల శరీరంపై గజ్జి దీంతోపాటు బొచ్చు ఊడిపోయి నీరసంగా ఉంటున్నాయి. ఈ వ్యాధి ఒక కుక్క నుంచి మరొక కుక్కకు వ్యాప్తి చెంది ఊర్లో తిరుగుతున్నాయి. కుక్కలు తిరిగే చోట కూడా మనుషులు తిరుగు తుండటం తో మనుషులకు వ్యాప్తి చెందుతుందో ఏమో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భయంతో కుక్కలకు దూరంగా ఉంటున్నారు బొచ్చు ఉడిపోవడం బక్క చిక్కి పోతున్నాయి, నీరసంగా కనిపించటం ఆ తర్వాత కాలంలో చనిపోవడం జరుగుతుందని స్థానికులు తెలిపారు. దీంతో కుక్కల జనాభా తగ్గినట్టు తెలుస్తుంది. వీధి కుక్క లో ఈ వ్యాధిని నివారించడానికి ఎవరు ముందుకు రావడం లేదని, చాలా రోజులుగా ఉన్న దురద, బొచ్చు రాలిపోవడం చూస్తే నే భయమేస్తుంది. వీధులలో కుక్కలు తిరగటం తో పిల్లలు, పెద్దలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అసలు ఈ గజ్జి కి మందులు ఉన్నాయా లేదా ఉంటే పశు వైద్య శాఖ మెరుగైన కుక్కలకు చికిత్స అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఖమ్మం మహిళా ప్రాంగణంలోని మామిడి తోటలోని వేలంకు మామిడి కాయల ఆక్షన్



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం), టేకులపల్లి, ఖమ్మం నందు గల మామిడి తోటలోని మామిడి కాయలు ఆక్షన్ వేయుటకు గాను నిర్ణయించినట్లుగా మహిళా ప్రాంగణం అధికారిణి డాక్టర్ వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆక్షన్ నందు ఆసక్తి గల వారు ది. 04.04.2026 లోపు తమయొక్క వివరాలను మహిళా ప్రాంగణం కార్యాలయం నందు నమోదు చేపించుకోగలరు. వేలంపాట ది. 06.04.2026 మధ్యాహ్నం 3.00 గంటలకు కలదు.పూర్తి వివరాల కొరకు కార్యాలయ పనిదినములో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 లోపు మహిళా ప్రాంగణం ఆఫీసు నందు సంప్రదించగలరు. లేదా ఫోన్ నెంబర్ 7660022512 నందు సంప్రదించగలరని జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తల్లాడ మండలం కలకొడిమకు చెందిన, ప్రైవేట్ న్యూస్ వెబ్‌సైట్‌లో డెస్క్ జర్నలిస్ట్‌గా పని చేస్తున్న పాపినేని అనంతలక్ష్మి భర్త నాగేశ్వరరావు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్ ద్వారా అనంతలక్ష్మిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె భర్త మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా"

**పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01,( నేటి శు భోదయ ),దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "మీ సేవ" ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు.విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని




స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నేరేడ్ మేట్‌లో ఈఓడబ్ల్యూ పోలీస్ స్టేషన్ ప్రారంభం



నేరేడ్ మేట్, ఏప్రిల్ 1: నగరంలో పెరుగుతున్న ఆర్థిక మోసాల నియంత్రణకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో నేరేడ్మెట్ సీపీఓలో ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించింది. కమిషనర్ ఆఫ్ పోలీస్ జీడీ ఎంట్రీ నమోదు చేసి అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ విభాగం ద్వారా భారీ స్థాయిలో జరిగే ఆర్థిక మోసాల కేసులను నమోదు చేసి విచారణ చేపట్టనున్నారు. రూ. 2 కోట్లకు పైబడిన మోసాలు, నమ్మకద్రోహం, పత్రాల కుంభకోణాలు వంటి కేసులతో పాటు తెలంగాణ డిపాజిటర్ల రక్షణ చట్టం1999 (2023 సవరణ) కింద రూ. 1 కోట్లకు మించిన కేసులను కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా కమిషనర్ ఆదేశాల మేరకు ఇతర ఆర్థిక నేరాలపై కూడా చర్యలు తీసుకోనున్నారు. నేరేడ్మెట్ పోలీస్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్‌కు డీసీపీ (రోడ్డు భద్రత) కే. మనోహర్ పర్యవేక్షణ వహించనున్నారు. ఆయనకు తోడుగా అసిస్టెంట్ కమిషనర్లు పి. సత్తయ్య, సి. అంజయ్య, ఇన్‌స్పెక్టర్లు కే. భాస్కర్, ఏ. సూర్య నాయక్, కే. రవి కుమార్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట వేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే ఈ విభాగం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

## నాలుగు లేబర్ కోడు చట్టాలను
## వెంటనే రద్దు చేయాలి నడికుడా శివ

**తెలంగాణ రాష్ట్ర అడిషనల్ ఉపాధి కమిషనర్ గంగాధర్ కి మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టీయూసీ కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడా శివ వినతి పత్రం**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) తెలంగాణ రాష్ట్ర అడిషనల్ ఉపాధి కమిషనర్ గంగాధర్ కి మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టీయూసీ కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడా శివ వినతిపత్రం అందజేస్తూ.. అనంతరం శివ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ నారాయణగూడలో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు చట్టాలను వెంటనే రద్దు చేయాలి అని పెద్ద ఎత్తున రాయాలి నిర్ణయించి డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర అడిషనల్ ఉపాధి కమిషనర్ గంగాధర్ వినతి పత్రం అందజేశారు, మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడి శివ,ఈ సందర్భంగా నడికుడ శివ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ చేస్తున్న నాలుగు లేబర్ కోర్టు చట్టాలను వెంటనే రద్దు చేయాలని అలాగే ఉపాధి పథకం కూడా కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఐ ఎన్ టి సి నాగన్న గౌడ్,చంద్రశేఖర,రామకృష్ణారెడ్డి, ఐలేష్ గౌడ్ ,మరియు ఐఎన్టియుసి సంబంధించిన నాయకులు తదిరులు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి
## సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు గ్రామ కార్యదర్శి తో కలిసి గ్రామంలో పరిశుభ్రంగా విధులను ఉంచుకోవాలని చెప్పారు అదేవిధంగా పరిశుభ్రంగా లేకపోతే మనకు అనారోగ్యాల పాలై టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## జవహర్ నగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం
## చేసిన మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



ఈస్ట్ ఆనంద్ బాగ్, ఏప్రిల్ 1: డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో పార్కులో సుమారు రూ. 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. కాలనీవాసుల ఆరోగ్యాభివృద్ధి దృష్ట్యా ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, ముత్యం రెడ్డి, కాశి రెడ్డి, జాన్, శ్రీనివాస్ రెడ్డి, వైఆర్‌కే ప్రసాద్, పద్మావతి, మల్లేష్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు .

## అందెల శ్రీరాములు నివాసానికి
## త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి రాక...!



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:)త్రిపుర గవర్నర్ శ్రీ నల్లు ఇంద్రసేనా రెడ్డి గ పర్యటనలో భాగంగా ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేసిన సందర్భంగా శ్రీరాములు నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి శ్రీరాములు తో కాసేపు ముచ్చటించి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ గంగాపురం వెంకట్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, వీరన్నగారి ధీరజ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా మీడియా కన్వీనర్ మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయాలి

**- తెలంగాణకు న్యాయం చేయండి**
**- లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**- బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి**
**- ఖమ్మం, పాలమూరును పట్టించుకోండి**
**- భద్రాచలం నుంచి ఆంధ్రా లో కలిసిన నాలుగు గ్రామపంచాయతీలను తిరిగి ఇచ్చేయండి**
**- కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి, కేటీపీఎస్ విస్తరణ పై దృష్టి సారించాలని గళమెత్తిన రామసహాయం**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ :::ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

### - హామీలు కాగితాలకే పరిమితం కావద్దు

విభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### - జాతీయ స్థాయి విద్యాసంస్థలు అవసరం

తెలంగాణలో ఎన్ఐటి (ఎన్ ఐటి), ఐఐఎం (ఐఐఎం), ఐఐఎస్ఇఆర్ (ఐఐఎస్ఈఆర్), సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు.

### - పారిశ్రామికాభివృద్ధి, ఐటీ విస్తరణ

ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### - ఖమ్మం జిల్లా ప్రస్తావన

మహబూబ్‌నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### - బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఎప్పుడు..

సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.

### - నీటి వనరులపై న్యాయం

గోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు.

### - కేటీపీఎస్ కు సంబంధించి

కేటీపీఎస్ (కేటిపిఎస్) థర్మల్ పవర్ స్టేషన్‌కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

### - రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం అదనపు నిధులు కేటాయించాలని కోరారు.

### - కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ కావాల్సిందే

వరంగల్‌కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం ఆదిలాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు.

### - భద్రాచలం గ్రామాల సమస్యపై

రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు.

### --- ఏపీ సోదర, సోదరీమణులారా

అది బ్లాక్ డే కాదు. రెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశం ఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులరా అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు.

### - సమాన న్యాయం చేయాలి

ఆంధ్రప్రదేశ్‌కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## లేబర్ కోడులుకార్మికుల మెడకు ఉరి తాళ్ళు..

**కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం.**
**పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం.**
**బ్లాక్ డే సందర్భంగా నిరసన ర్యాలీ**
**పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్**
**అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్.**




సదాశివపేట ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి :దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులు అమలు అయితే కార్మికుల మెడకు ఉరితాడులా మారుతాయని తక్షణమే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని పెబ్బు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు బ్లాక్ డే సందర్భంగా ఆత్మ మద్దికుంట చౌరస్తాలో ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఏం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు బ్లాక్ డే సందర్భంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబరషీంవ రద్దు చేయాలని బ్లాక్ డేగా ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా కార్మికులకు పూర్తిస్థాయి బానిసలుగా మార్చేందుకు పెట్టుబడుదాలకు ఊడిగం చేసేందుకు లేబర్ కోర్టులు తెచ్చిందని అన్నారు. కార్మికులకు నష్టం తెచ్చే ఈ లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో ఉన్న గుప్పెడు మంది పెట్టుబడుదాల కోసం కొట్లాను కోట్ల మంది కార్మిక వర్గాన్ని బలి చేయడం సరైనది కాదన్నారు . కార్మిక చట్టాలను నియంతృత్వంగా దౌర్జన్య పూర్తంగా కేంద్ర ప్రభుత్వం తమ తన చేతుల్లోకి తీసుకొని మార్చివేసింది ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అన్నారు. బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మిక హక్కుగా పొందారు . కానీ లేబర్ కోడితో కార్మికుల సంఘం పెట్టుకుని హక్కు సంఘటితమైన హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపారు ఉద్యోగ భద్రత పట్ల యజమానులకు అన్ని బాధ్యతలను తొలగించారు. 8 గంటల పని విధానానికి తూట్లు పొడిచే పద్ధతి ఉందన్నారు తక్షణమే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ షీంం రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేశం పెబ్బు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నీలం మల్లేశం నాగరాజు శ్రీరామ్ మూర్తి ,జావిద్ తదితరులు పాల్గొన్నారు

## జగద్గిరిగుట్టలో విద్యార్థినులకు ఘన వీడ్కోలు




శామీర్ పేట , ఏప్రిల్ 1: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. శామీర్ పేట కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసి బయటకు వెళ్తున్న విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధించాలని సూచించారు. తమ విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ఎక్కడ ఉన్నా కళాశాల ప్రతిష్ఠను నిలబెట్టాలని మార్గనిర్దేశం




చేశారు. కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. మూడవ సంవత్సరం విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకొని భావోద్వేగంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు డాక్టర్ స్రవంతి, అకాడమిక్ ఉప ప్రధానాచార్యులు ఎం. గీత, సాంస్కృతిక సమన్వయకర్త ధనవేణి, అధ్యాపక బృందం, కార్యాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి పూజలు,స్వామివారికి అభిషేకాలు,డోలారోహణం, పూజా కార్యక్రమం



సదాశివపేట ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేటలో హనుమాన్ నగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భట్కరి ప్రభు ఆధ్వర్యంలో మందిరంలో పూజలు, స్వామివారికి అభిషేకాలు, డోలారోహణం, పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ భట్కరి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం హనుమాన్ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందాలని భట్కరి ప్రభు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## వికారాబాద్ అభివృద్ధి ఎక్కడ.. మాటలే గానీ పనులు కనిపించడంలేదు అన్న పట్టణ ప్రజలు

**ట్రాఫిక్ సిగ్నల్ డివైడర్ కరవు డ్రైనేజ్ వ్యవస్థ అద్వానం టూరిజం అబివృద్ధి ఎలా కన్యాలాల్ బాగ్ రోడ్ దుస్థితి**



నేటి శుభోదయ వికారాబాద్ 01 ఏప్రిల్ :వికారాబాద్ జిల్లా ప్రధాన పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు తరచూ చెబుతున్నాడ రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న వేళ నేల మీద పరిస్థితి మాత్రం మారలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటక జిల్లాగా గుర్తింపు పొందాల్సిన వికారాబాద్ పట్టణంలోనే మౌలిక సదుపాయాలు దారుణంగా ఉండటంతో "ఇలా ఉంటే టూరిజం ఎలా అభివృద్ధి చెందుతుంది?" అనే సందేహాలు ప్రజల్లో పెరుగుతున్నాయి. పట్టణంలో మోరీలు, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా పాడైపోయిందని ప్రజలు చెబుతున్నారు. చాలా చోట్ల మోరీలకు పైకప్పులు లేకపోవడం, కొన్ని చోట్ల పూర్తిగా మూసుకుపోవడంతో వర్షం పడితే రోడ్లపైకి మురుగు నీరు పొంగిపొర్లుతోంది. త్రాగునీరు సరఫరా చేసినప్పుడు కూడా డ్రైనేజ్ సరిగా లేక నీరు రోడ్లపైకి రావడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఇది ఆరోగ్య సమస్యలకు కూడా దారి తీస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని 31వ వార్డు ఆర్ఎస్ఎస్ భవన్ రోడ్ మరియు 29వ వార్డు కన్యాలాల్ బాగ్ సిద్ధార్థ జూనియర్ కాలేజీ ఉన్న రోడ్ పూర్తిగా దెబ్బతిన్నదని ప్రజలు చెబుతున్నారు. గుంతలు, నీటితో నిండిపోయిన ఈ రోడ్‌పై విద్యార్థులు, స్థానికులు రోజూ ఇబ్బందులు పడుతున్నారు. విద్యాసంస్థల ప్రాంతంలోనే ఇలాంటి పరిస్థితి ఉండటం పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ చౌరస్తా ట్రాఫిక్ గందరగోళం సిగ్నల్స్ లేవు, డివైడర్ లేదుపట్టణంలోని ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్ అయిన ఎన్టీఆర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. బీజేఆర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు డివైడర్ లేక వాహనాలు ఎటు వైపు వస్తున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రోజూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. పర్యాటక పట్టణం అవుతుందా.. ప్రజల్లో పెరుగుతున్న సందేహాలు అనంతగిరి కొండలు వంటి పర్యాటక ప్రాధాన్యత ఉన్న ప్రాంతానికి గేట్‌వే అయిన వికారాబాద్ పట్టణంలోనే మౌలిక సదుపాయాలు లేకపోతే పర్యాటక అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనులు మాటల్లోనే మిగిలిపోతున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. "మాటలు చాలించండిడ పనులు మొదలుపెట్టండి" ఇదే ప్రస్తుతం వికారాబాద్ పట్టణ ప్రజల స్వరం.

## మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తికి కేఎల్ఆర్ నివాళి

**హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో దశదిన కర్మ**
**గుమ్మడవెల్లి, ఆకులమైలారంలో పార్టీ నాయకుల మృతికి సంతాపం**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఉదయం తొలుత ఆర్కేపురం డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈసందర్భంగా బీజేపీ నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. అనంతరం గుమ్మడవెల్లిలో జరిగిన ఉపసర్పంచ్ తమ్ముడి వివాహ శుభకార్యానికి కాంగ్రెస్ నేతలతో లక్ష్మారెడ్డి హాజరయ్యారు. తరువాత గుమ్మడవెల్లి, ఆకులమైలారంలో మృతి చెందిన పార్టీ నాయకుల పార్థీవదేహానికి నివాళులు. అర్పించారు. హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో.. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తి చంద్రకళ గారి దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
గురువారం - 02 - ఏప్రిల్ - 2026

## సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, స్టేషన్ రికార్డులను పరిశీలించారు.**

**ఇన్వెస్టిగేషన్‌లో వేగం పెంచి బాధితులకు సత్వర న్యాయం అందించాలి.**

**నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్-01 నేటి శుభోదయ ప్రతినిధి సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. స్టేషన్ రికార్డులు జనరల్ డైరీ, హిస్టరీ షీట్లు, పిటిషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేస్తూ.. అన్ని రికార్డులు తాజా సమాచారం తో అప్డేట్‌గా ఉంచాలని అన్నారు. పెండింగ్ మరియు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఎస్. హెచ్. ఓ కు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "అరైవ్ అలైవ్" వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రోడ్డు నిర్మాణంలో లోపాలను, అధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలనొ గుర్తించి, ఎన్ హెచ్ ఎ ఐ తో చర్చించి, మరమత్తులు చేయించాలని అన్నారు. తరచూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, నాకాబంది వంటి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్దతతో నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తిగత సమస్యలేమైనా ఉన్నట్లయితే సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## అమ్మాయిపల్లి గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

**ప్రజలతో ముఖాముఖి అధికారులకు దిశానిర్దేశం**

**వనపర్తి జిల్లా**



చిన్నంబావి మండలం నేటిశుభోదయ:కొల్లాపూర్ నియోజకవర్గం, చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్యటించారు. గ్రామానికి వచ్చిన మంత్రికీ గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు, జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై స్థానిక అధికారులు, ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ప్రజలు తమ గ్రామ సమస్యలను గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్క సమస్య నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం, స్కూల్ గ్రౌండ్, గ్రామ లైబ్రరీ బిల్డింగ్, బీసీల ఇండ్ల స్థలాల పెండింగ్ విషయం, దేవాలయం దగ్గర ఉన్న బావి, ఐమాక్స్ లైట్లు, వీపనగండ్ల రోడ్డుకు సైడ్ కాలువల గురించి, ఈ సమస్యలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి సహకరించి సాంక్షన్ ఇవ్వాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు. సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా



ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి, గ్రామ అధ్యక్షులు మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల ఆశ్రమం నిర్మాణ పనులను పరిశీలించినజిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి



సంగారెడ్డి ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణం లోని బుధవారం ఉదయం జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వయోవృద్ధుల ఆశ్రమం నిర్మాణ పనులను పరిశీలించారు అదేవిధంగా బాల రక్షాభవన్ ,సఖి కేంద్రం, పిల్లల సంక్షేమ కేంద్రం, ప్రానామ్ డే కేర్ సెంటర్, శిశు గృహ, శ్రావణ గ్రంథాలయం సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్ ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి :రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ (ఏ ఏ ఎఫ్ ఏ) ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సిన్ పై సోషల్ మీడియా, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారాఅవగాహనకార్యక్రమాలను నిర్వహించటానికి రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ చేస్తున్నసామాజికకార్యక్రమాలను అభినందించారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిల్లోమా వైరస్ రకాల నుండి రక్షణ కల్పించే సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన, దీర్ఘకాలిక రక్షణ కోసం ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ వ్యాక్సిన్ ను బాల బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని మంత్రి సూచించారు. హెచ్ పి వి వ్యాక్సిన్ ను రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోఉంచామన్నారు. ఈ వ్యాక్సిన్ ను 9 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలు తప్పనిసరిగా వేసుకునేలావారితల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.

## ఆర్కేపురం డివిజన్ లో బీజేపీకి ఎదురు దెబ్బ

**కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కమలం నేతలు**

**జిహెచ్ఎంసి లో పట్టుబిగిస్తున్న హస్తం నేతలు**

**మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీజేపీ అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్, మాజీ వార్డు మెంబర్ రమేష్ గౌడ్, డివిజన్ జనరల్ సెక్రటరీ సుదర్శన్, ఎన్టీఆర్ నగర్ ఫేస్ 2 అధ్యక్షులు రవి సహా పలువురు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు కేఎల్ఆర్ పాత వారిని గౌరవిస్తూ.... కొత్తగా పార్టీలో చేరిన వారికీ సముచిత స్థానం కల్పిస్తామని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు. వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే అఖండ విజయం సాధిస్తారని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బీజేపీకి సరైన నాయకత్వం లేకపోవటం, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొత్తగా పార్టీలో చేరిన నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## "అస్త్రం ది రియల్ జిమ్ " ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:)మహేశ్వరం మండల కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ బిల్డింగ్ 2వ అంతస్తులో సీతారాం నాయక్ నూతనంగా ఏర్పరు చేసిన "అస్త్రం ది రియల్ జిమ్ " ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి. సీతారాం నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గుర్తు తెలియని వాహనం ఢీ ఒకరు మృతి

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) ఏప్రిల్ 01.:సిరికొండ మండలకేంద్రంలో గల లతీఫ్ టీ పాయింట్‌లో పనిచేసే మహమ్మద్ రహమాన్ (34) హొన్నాజిపేట్ గ్రామవాసి మార్చి 31వ తేదీ మంగళవారం రాత్రి తన పని ముగించుకొని రాత్రి సమయంలో తన బైక్‌పై ఇంటికి వెళుతుండగా అతను గడ్కోల్ గ్రామ శివారులోకి చేరుకోగనే గుర్తు తెలియని వాహనం అతని బైక్‌ను ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో మహమ్మద్ రహమాన్ గారికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనపై మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నమని ఎస్ఐ జె. రామకృష్ణ తెలిపారు.

## ఆర్కేపురం ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలనీ మున్సిపల్ కమిషనర్ వినయ కృష్ణ రెడ్డి కి వినతి

**: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



నేరెడ్ మెట్ , ఏప్రిల్ 1: మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆర్కేపురం ఫ్లైఓవర్ అలైన్‌మెంట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. అలాగే ఏఓసి ప్రాంతంలో అదనపు రోడ్ల నిర్మాణ పనులను ఆలస్యం లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేసి ఉపశమనం కల్పించాలని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన అధికారులు అవసరమైన చర్యలు తీసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో జేఏసీ నాయకుడు వెంకన్న, సంపత్ యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు

## ఆరుగాలం పండించిన మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర లేక కన్నీరు మున్నీరు అవుతున్న రైతులు



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండల పరిధిలో ఖమ్మం జిల్లాలోని అత్యధికమైన సాగు పంటగా మొక్కజొన్న పంటను రైతులు పండిస్తుంటారు ఈ మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అయోమయంలో పడ్డారు. గత ప్రభుత్వం హయాంలో మొక్కజొన్న పంటకు గిట్టుబాటు నిర్ణయించి రైతుల దగ్గర నుండి నేరుగా ప్రభుత్వమే మార్క్ ఫెడ్ సిస్టం అమలు చేసి రైతుల వద్దనుండి మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడం జరిగింది. గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తారని ఆశతో రైతులు సంతోషంతో మొక్కజొన్న పంటను పండించడం జరిగింది. పండించిన పంటకు గిట్టిబాటు ధర పెట్టకుండా దళారులు రైతుల దగ్గర పంటను వడ్డీ పావుసేరు లెక్క కొనుగోలుకు అడగడం జరుగుతుంది. పండించిన పంటకు ఈప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా అయినటువంటి జిల్లాలో ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని జిల్లా మొక్కజొన్న పంట పండించిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పేతుళ్ల లో ఇదమ్మ విగ్రహా ప్రతిష్ట

**కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేష్**



ఇబ్రహీం పట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 1:ఇబ్రహీంపట్నం మండల్ తూలేకలాన్(పేత్తూల్ల) గ్రామంలో ఇదమ్మ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పర్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు ఈ సందర్బంగా కోదూరి రమేష్ మాట్లాడుతూ ఇదమ్మ తల్లి కృపతో గ్రామంలో ని ప్రజలు ఆయు ఆరోగ్య లతో ఉండాలి అని వర్షాలు సమృద్ధిగా కురవళి అని యువతకు ఉద్యోగా అవకాశాలు రావాలి అని గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి అని ఇదమ్మ తల్లిని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో దాచపెల్లి రమేష్ సత్తు శేషంక్ రెడ్డి సాయి కిషనరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కృష్ణ వెంకటేష్ బీరప్ప ప్రభు శ్రీశైలం నర్సింహా పండు కిషన్ రమేష్ కిరణ్ శ్రీశాంత్ శ్రీకాంత్ మని మహేష్ గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ కోటగట్టు రామచంద్ర స్వామి రథోత్సవం

**ఆలయ కమిటీ చైర్మన్ కాయితి వెంకట్ రెడ్డి**

**గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్**



**ఉప సర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 1:యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో వెలసిన శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి రథోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ కాయితి వెంకటరెడ్డి మాట్లాడుతూ, శ్రీకోటగట్టు సీతారామచంద్రస్వామి జాతర మహోత్సవాన్ని ముందు భవిష్యత్తులో మన చింతపట్లలోఅన్ని సౌకర్యాలతో భక్తి శ్రద్ధలతో జరుపుతామని వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి అశేష భక్త జనానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జాతర మహోత్సవానికి సహకరించిన గ్రామస్తుల ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతూ, సీతారామచంద్రస్వామి రథోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన ప్రసాదం ఇచ్చిన మహనీయులు కాయితి యాదమ్మ మోహన్ రెడ్డి దంపతులు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం అందించే భక్తులకు ఏ లోటు లేకుండా చూసుకున్నారు అని అన్నారు. గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, మన గ్రామంలో జరిగే జాతరకు భవిష్యత్తులో భక్తులు అందరు కూడా తరలివచ్చే విధంగా మన సీత రామచంద్రస్వామి రథోత్సవాన్ని ఇంకా అభివృద్ధి పథంలో నడిపించడానికి జాతర అభివృద్ధికి పెద్ద ఎత్తున భక్తజనం పెరిగారని ఇంకా మన దేవుడి జాతరకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటామని అన్నారు. అదేవిధంగా ఉపసర్పంచ్ కాయితి శ్రీనివాస్ రెడ్డి మాటల్లో గతం కంటే జాతర ఇప్పుడు కొంత మెరుగైందని ఇంకా మన గ్రామంలో శ్రీ కోటగట్టు సీతారామచంద్రస్వామి జాతర మహోత్సవాలను ఘనంగా జరిపే విధంగా చూస్తామని యువకులు స్వామివారి రథాన్ని లాగుతూ కేరింతలు కొడుతూ శ్రీరామ నామస్మరణతో జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నామస్వరనతో కన్నుల విందుగా అటు ఇటు రథాన్ని లాగుతూ ఉత్సవాల్ని ఎంతో అనుభూతిగా వీక్షించారుఅన్నారు. రథోత్సవ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామంలో ఉన్నటువంటి యువజన సంఘాలు, యువకులు,మహిళ భక్తజనం, ఆలయ కమిటీ సభ్యులు,తదితర గ్రామాల నుంచి వచ్చినటువంటి వివిధ భక్తజనం పాల్గొని రథోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

## గ్రో హబ్ కార్యాలయాన్ని సందర్శించిన



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి గారు

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:)మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారు మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి లి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లేటి కిరణ్ కుమార్ రామకృష్ణ పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ లోని నూతనంగా ఏర్పాటు చేసిన గ్రో హబ్ (గ్రోత్ హబ్ ) సంస్థను సందర్శించారు. నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న యువతకు మరియు పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన ఈ సంస్థ కార్యకలాపాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...యువత తమ ఆలోచనలను (ఐడియాస్ ) నిజం చేసుకునేందుకు గ్రో హబ్ వంటి సంస్థలు సరైన మార్గదర్శకత్వం అందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ముఖ్యంగా కంపెనీ రిజిస్ట్రేషన్, డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్ మరియు బిజినెస్ మెంటార్‌షిప్ వంటి సేవలు ఒకే చోట లభించడం వల్ల కొత్త వ్యాపారవేత్తలకు ఎంతో సమయం, శ్రమ ఆదా అవుతాయని ఆయన ఆకాంక్షించారు.

## భద్రాద్రి బ్యాంకు రూ 1000 కోట్లతో టర్నోవర్

**: బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఖమ్మం గత 29 సంవత్సరాలుగా స్థిరమైన, క్రమమైన అభివృద్ధిని సాధిస్తూ, ప్రతి సంవత్సరం వాటాదారులకు 18 శాతం డివిడెండ్‌ను నిరంతరం చెల్లిస్తూ, విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచింది అని భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన "నేటి శుభోదయ" ప్రతినిధి తో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 25 బ్రాంచ్‌లతో విస్తరించిన మన బ్యాంక్,2026 మార్చి 31 నాటికి రూ 1000 కోట్ల టర్నోవర్ సాధించడం మన అందరికీ గర్వకారణం అని వివరించారు. ఈ గొప్ప విజయానికి పునాది వేసినవ్యవస్థాపక చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి కి,వ్యవస్థాపక వైస్ చైర్మన్లు సన్నె ఉదయ ప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వరరావు, వ్యవస్థాపక డైరెక్టర్ దేవత రాజారావు, గత వ్యవస్థాపక డైరెక్టర్లు గుర్రం ఉమా మహేశ్వర్ రావు, రేఖల భాస్కర్, మద్ది బాబు, అర్వపల్లి నిరంజన్ , సీఈఓ, హెడ్ ఆఫీస్ సిబ్బంది, బ్రాంచ్ మేనేజర్లు, అన్ని సిబ్బందికి మా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయానికి ప్రధాన కారణమైన మన బ్యాంక్ వాటాదారులు, ఖాతాదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విశ్వాసాన్ని కొనసాగిస్తూ, భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లు అధిగమించాలని మనస్ఫూర్తిగా ఆశిద్దాం.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా

– ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని ప్రారంభించిన బాగం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ పని చేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణను రూపొందించుకునేందుకు ఏప్రిల్ ఒకటి నుంచి 10 రోజుల పాటు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఖమ్మం టూటౌన్ పరిధిలో హేమంతరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా మౌలిక వసతుల కల్పనలో విఫలమయ్యారన్నారు. ముఖ్యంగా పట్టణ పేదలు తీవ్ర ఇబ్బందులు –పడుతున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం సంపన్న వర్గాల కోసమే పని చేస్తుందని యుద్ధం పేరుతో –ఇష్టానుసారంగా ధరలు పెంచేస్తున్నా మౌనంగా చూస్తుంది తప్ప నివారణ చర్యలు చేపట్టలేదని హేమంతరావు తెలిపారు. –నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాలు వట్టిపోతున్నాయని ఆయన తెలిపారు. కనీస వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాట కార్యాచరణను –రూపొందించుకుని పరిష్కారానికి



కృషి చేసేందుకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ –సందర్భంగా ఇంటింటికి తిరిగి సమస్యలను గుర్తించి వివరాలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ –సలాం, పోటు కళావతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, ఎస్కె సైదా, వరదా నర్సింహారావు, జ్వాలా నర్సింహారావు, మందా వెంకటేశ్వర్లు, మాదుగుల నాగేశ్వరరావు, చానా తదితరులు పాల్గొన్నారు.

## హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలి

. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ –01 , నేటి శుభోదయ: హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సఖి సెంటర్ లోని రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. సఖి కేంద్రంలో కౌన్సిలింగ్ అందుకుంటున్న వివిధ జంటలను కలెక్టర్ సఖి సెంటర్ ద్వారా అందుతున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ....హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కేసుల పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి , సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కురుమ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం జయప్రదం చేయండి

– కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్



కారేపల్లి, నేటి శుభోదయ ::: ఈనెల 5న ఖమ్మం జిల్లా యాదవ కురుమల సర్పంచుల, ఉప సర్పంచుల, మార్కెట్ కమిటీ చైర్మన్ ల, మున్సిపల్ కౌన్సిలర్లను అధికార కాంగ్రెస్ పార్టీ ఏకైకయాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన కార్యక్రమం ను జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమం ప్రచారంలో భాగంగా బుధవారం సన్మాన కరపత్రములను మండలంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవ కురుమలకు రాజకీయంగా జనాభాకు తగ్గట్లుగా ప్రాధాన్యత లేకపోవడం చాలా దురదృష్టకరమని, ఇంకా కుల వృత్తిని మాత్రమే గౌరవంగా పూజించడం, విద్యాపరంగా వెనుక పడటం, ఐక్యత లోపించడం లాంటి అంశాల వలన రాజకీయంగా సామాజికంగా, వెనుకబడి పోతున్నామని, యాదవ్ కురుమల సంఘటిత లక్ష్యంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున రాజకీయా లతీతంగా, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యువకులు మేధావులు, రాజకీయ నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, మారబోయిన రాము దేగల ఉపేందర్, ఇమ్మడి తిరుపతి రావు,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్, బచ్చల కూరి నరేష్, నిజంగా నరేష్ చెవుల లక్ష్మీనారాయణ, ఇమ్మడి సీత, దేగల సైదులు రాబోతు నరసింహ, గోసి రమేష్, పాలిక వీరస్వామి, ఎనిక రవి, గడ్డం వెంకటేశ్వర్లు, బోళ్ల రమేష్ కడారి వెంకట్, మేకల కుమార్, గడ్డమీది శ్రీను తోకల సాయి, మేకల హరీష్, జంగా మధు, ఏర్నాగి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పది లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం



(నేటిశుభోదయ)ఏప్రిల్ 01.:భీమ్ గల్ మండలం దేవక్కపేట్ గ్రామంలో మంగళవారం పలు విధులలో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మాలవత్ పూజఅజయ్ ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం గ్రామశాఖ అధ్యక్షులు అరికిల్ల సాయిలు మా గ్రామనికి ప్రజపాలనలో భాగంగా ఐదు లక్షల సిసి రోడ్లు కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇంచర్జ్ ముత్యల సునీల్ రెడ్డి 10 లక్షల రూపాయల సిసి రోడ్డుల నిర్మాణనికి నిధులను మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలవత్ పూజ అజయ్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షుడు మలవత్ రవి, మలవత్ శ్రావణ్ గుంట నాగరాజు, మొర్రి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ నిధులను మంజూరు చేయించిన మనాల మోహన్ రెడ్డికి అలాగే పార్టీ ఇంచార్జి ముత్యల సునీల్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామం తరపున అలగే కార్యకర్తల తరపున ప్రత్యేక ధన్యవాదలు తెలియజేస్తూ గ్రామస్తులు ఎంతో ఆనందన్ని వ్యక్తపరచడం జరిగింది.

## ఆపదలో ఆదుకున్న యువ నాయకుడు



నేరెడ్ మెట్ , ఏప్రిల్ 1: సేవాభావాన్ని చాటుతూ బీఆర్ఎస్ యువ నాయకుడు మక్కల్ నవీన్ రామ్ రాజ్ మానవత్వానికి నిలువుటెక్కిన చర్యకు శ్రీకారం చుట్టారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న యాప్రాల్‌కు చెందిన సునీల్‌కు అవసరమైన సెమీ ఫౌలర్ కాట్ హాస్పిటల్ బెడ్‌ను అందజేసి సహాయం చేశారు.ఈ సహాయం ద్వారా బాధితునికి కీలక సమయంలో ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.నవీన్ రామ్ రాజ్ చేసిన ఈ సేవను యాప్రాల్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరమ్‌చంద్, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, బాలరాజ్, అవినాష్, రమేష్ తదితరులు అభినందించారు. సమాజ సేవ పట్ల ఆయన నిబద్ధత ప్రశంసనీయం అని పేర్కొన్నారు.

## వక్ఫ్ వివాదంపై ఎమ్మెల్యే దృష్టి ప్రజల ఆస్తి హక్కుల రక్షణకు చర్యలు



నేరెడ్ మెట్ , ఏప్రిల్ 1: నియోజకవర్గంలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న వక్ఫ్ బోర్డు భూ వివాదాల పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చర్యలు చేపట్టారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజమతుల్లా హుస్సేన్‌ను కలిసి సమస్యను వివరించారు.సర్వే నంబర్లు 3, 103, 104, 105, 144 నుంచి 154 వరకు ఉన్న భూములపై వక్ఫ్ బోర్డు క్లెయిమ్స్ కారణంగా స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ భూములు చట్టబద్ధంగా కొనుగోలు చేయబడినవని, సంబంధిత సేల్ డీడ్లు, లింక్ డాక్యుమెంట్లు, పహాణి పత్రాలు వంటి ఆధారాలు ఉన్నాయని వివరించారు.అదనంగా, ఈ భూములు మల్కాజ్‌గిరి పరిధిలో కాకుండా ఉప్పల్ మండలం మల్లాపూర్ గ్రామ పరిధిలోకి వస్తాయని హైకోర్టు కేసులు, కలెక్టర్ మరియు సర్వే అధికారుల ఉత్తర్వులు స్పష్టంగా తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ, ఈ సర్వే నంబర్లను 22–ఎ నిషేధ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సంబంధిత సర్వే నంబర్లను 22–ఎ జాబితా నుంచి తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సమస్యను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వక్ఫ్ బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు అని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీ ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01,( నేటి శుభోదయ ),జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ , పి హెచ్ సీ ఎంపీ బంజార ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా రోగనిరోధక టీకాల కార్యక్రమం (ఇమ్మునిజేషన్ సెషన్) ను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, చిన్నారులకు టీకాలు వేయించే తల్లిదండ్రులతో మాట్లాడి, టీకాల ప్రాముఖ్యత, సమయానికి టీకాలు వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఎంపీ హెచ్ ఏ (పురుషులు) సూపర్వైజర్లతో సమావేశమై, ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, గ్రామ స్థాయిలో జరుగుతున్న సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ సిబ్బందికి పలు ముఖ్య సూచనలు జారీ చేశారు:ప్రతి గ్రామంలో ఆరోగ్య విద్యా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించాలి సిబ్బంది తమ టూర్ డైరీలను ప్రతిరోజూ సమయానికి పూర్తి వివరాలతో నిర్వహించాలి.నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకలాపాలన్నింటికీ సంబంధించి సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూడాలి గ్రామ స్థాయిలో నిర్వహించిన సమావేశాలు, శిబిరాలు, అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్న ప్రజల వివరాలు, వారి సంతకాలు మరియు చర్చించిన అంశాల నిమిషాలను రికార్డుల్లో నమోదు చేయాలి ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచి, ప్రతి అర్హుడికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలిఅదేవిధంగా డెంగ్యూ, మలేరియా, ఫిలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ వ్యాధుల నివారణకు సంబంధించిన చర్యలను గ్రామస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు దోమల పెరుగుదలను నివారించే చర్యలు, శుభ్రత, నిల్వ నీటిని తొలగించడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పీఓ (సీహెచ్ఐ) డా. ప్రతాప్ , డా. జి. పవని ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని డీఎంహెచ్ఓ తెలిపారు.

## మొబైల్ వినియోగంపై మందలించగా ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలుడు-బారు మధు




(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో నివసిస్తున్న ఓ కార్మికుడు తన కుమారుడు కనిపించకుండా పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే... నాగర్కర్నూల్ జిల్లా తాడూరు మండలం బలాన్పల్లి గ్రామానికి చెందిన బారు బుచ్చయ్య (47) తన కుటుంబంతో కలిసి ఐదు నెలల క్రితం ఉపాధి కోసం మామిడిపల్లికి వచ్చి మెగా వైడ్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తూ,మెగా వైడ్ లేబర్ క్యాంపులో నివసిస్తున్నాడు.ఈ నెల 20వ తేదీన అతని పెద్ద కుమారుడు బారు అరుణ్, చిన్న కుమారుడు బారు మధు (17) మొబైల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగిస్తున్నాడని మందలించాడు. అనంతరం కుటుంబ సభ్యులు నిద్రపోయారు. మరుసటి రోజు (21.03.2026) ఉదయం 6 గంటల సమయంలో లేచి చూడగా, బారు మధు ఇంట్లో కనిపించలేదు. అతని మొబైల్ నంబర్కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. పరిసర ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు. తప్పిపోయిన బాలుడు బారు మధు ముఖం గుండ్రంగా ఉండి, తెల్లటి వర్ణం, సుమారు 5.4 అడుగుల ఎత్తు కలిగి, తెలుగు మాట్లాడగలడు. దీనిపై తండ్రి బారు బుచ్చయ్య పోలీసులను ఆశ్రయించగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆస్తి హక్కుల పరిరక్షణకు గెజిట్ పత్రాల సేకరణ వేగవంతం



మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 1: నియోజకవర్గ ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణ కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చర్యలు మరింత వేగవంతం చేశారు. వక్ఫ్ బోర్డు కార్యాలయానికి వెళ్లే మార్గంలో తార్నాకలోని తెలంగాణ ఆర్కైవల్ సైన్స్ అండ్ మాన్యుస్క్రిప్టాలజీ శాఖను సందర్శించి, ఆర్కైవ్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జరీనా పర్వీన్‌ను కలిశారు. ఈ సందర్భంగా గెజిట్ నంబర్ 35 పార్ట్–×× (27-08-1987), గెజిట్ నంబర్ 37 పార్ట్–×× (13-09-2001)లకు సంబంధించిన సాఫ్ట్ కాపీలను స్వీకరించారు. సంబంధిత గెజిట్ ధృవీకరించిన సర్టిఫికెట్లు త్వరలో అందజేస్తామని అధికారులు తెలిపారు. ప్రజల ఆస్తి హక్కులు, న్యాయ పరిరక్షణకు అవసరమైన ఆధార పత్రాలను సమీకరించడం కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ప్రతి ఆధారాన్ని సమకూర్చేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య జనరల్ సెక్రటరీ బీటీ శ్రీనివాస్, జేఏసీ నాయకుడు వెంకన్న, సంపత్ యాదవ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు విజయవంతం చేయాలి

: జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01,( నేటి శుభోదయ ),జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు లో భాగంగా గ్రామ సభలను విజయవంతగా నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపల్ పట్టణాల్లో వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సభలకు హాజరయ్యే ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సభల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం ప్రతి శాఖ తమకు సంబంధించిన పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ప్రజలకు వివరించాలని చెప్పారు.సభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా షామియానాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గర్భిణులు, చిన్నారులకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు.విద్యాశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, వ్యవసాయ శాఖ రైతులకు లాభదాయక పంటలు, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి జిల్లాలో వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలను విజయవంతం చేయడం ద్వారా ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం చూపడం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సభలకు సమయానికి హాజరై స్థానిక సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు, ఏటీసీ కళాశాలల స్థల సమీకరణ, అనుమతుల పురోగతిపై సమీక్ష.

జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 01,( నేటి శుభోదయ ),జిల్లాలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు మరియు ఏటీసీ కళాశాలల నిర్మాణానికి సంబంధించి స్థల సమీకరణ, అవసరమైన అనుమతుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో ఐడీఓసీ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థల ఏర్పాటుకు సంబంధించిన స్థల సమీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యా రంగ అభివృద్ధికి ఈ సంస్థలు ఎంతో కీలకమని అన్నారు .అనుమతుల జారీ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలని, ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.సంబంధిత భూముల విషయంలో ఎలాంటి వివాదాలు లేకుండా సమగ్ర పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు . ఈ సమావేశంలో ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, అశ్వరావుపేట తాసిల్దార్ రామకృష్ణ , ఈ సెక్షన్ సూపరెంటెంట్ స్వర్ణలత, రామవరం ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నా నియోజకవర్గంలో అక్రమాలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్




సంగారెడ్డి ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డిమండలం కొత్లాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 294/2లో సుమారు3ఎకరాల 20 గుంటల అసైన్డ్ భూమి కేటాయింపుపై వివాదం చెలరేగింది. ఈ భూమిని టీజీఐఐసీ (టిజిఐఐసి) పేరుతో కుసుమ్ కుమార్ అనే వ్యక్తికి కేటాయించినట్లు సమాచారం వెలుగులోకి రావడంతో విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.కొండాపూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ సమస్యను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు తక్షణమే ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్పందించారు. బాధితుడు గత 50 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, సరైన పరిహారం చెల్లించకుండా అధికారుల చర్యలు అన్యాయమని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా, పోలీసుల సహకారంతో బాధితుడిని భయభ్రాంతులకు గురిచేస్తూ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని బెదిరించడం, సాగులో ఉన్న కంది పంటను ధ్వంసం చేయడం వంటి చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. రైతు జీవనాధారాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై బాధితుడు ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. గతంలో ఏపీఐఐసీ ద్వారా ఈ భూమిని ఇతరులకు కేటాయించే ప్రయత్నాలు జరిగాయని, ప్రస్తుతం టీజీఐఐసీ ద్వారా కుసుమ్ కుమార్‌కు కేటాయించినట్లు వస్తున్న సమాచారం అనుమానాలకు తావిస్తున్నదని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. మొత్తం వ్యవహారంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడ్డారు.ఈ అంశాన్ని అత్యంత గంభీరంగా పరిగణించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి పూర్తి వివరాలు వెల్లడించారు. అక్రమ భూమి కేటాయింపుపై తక్షణ విచారణ జరిపి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధిత రైతుకు న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా, భూమి స్వాధీనం, కేటాయింపుల విషయంలో చట్టబద్ధమైన విధానాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. బాధిత రైతుకు సరైన పరిహారం లేదా హక్కుల పరిరక్షణ చేయాలని కోరారు."ప్రజల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటాను. నా నియోజకవర్గంలో ఎవరికైనా అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు" అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

## త్రిపుర గవర్నర్ మరియు శ్రీరాములు యాదవ్ ను కలిసిన సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ యాదవ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని అగర్ మియాగూడా గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...త్రిపుర గవర్నర్ తో పాటు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్టుగా గ్రామ సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ యాదవ్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అందే శ్రీనివాస్, యాదవ్ అందే ప్రవీణ్ యాదవ్,

# ఆయిల్‌పామ్ రైతుకు 'ధర'హాసం

**- రికార్డు స్థాయికి గెలల ధర**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ " తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: తెలంగాణ రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ సాగుదారుల ఇంట కాసుల పంట పండుతోంది. మార్కెట్ పరిస్థితులు, అంతర్జాతీయ ముడి పామాయిల్ ధరలను బేరీజు వేస్తూ తెలంగాణ ఆయిల్ ఫెడ్ తీసుకున్న తాజా నిర్ణయంతో గెలల ధర మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరి నెలలో టన్ను ధర రూ. 21,546 ఉండగా, మార్చి నెలలో ఏకంగా రూ. 1,459 పెంచుతూ రూ. 23,005గా ఆయిల్ ఫెడ్ ఖరారు చేసింది. సంస్థ చరిత్రలో టన్ను ధర 23 వేల మార్కును దాటడం ఇదే తొలిసారి కావడంతో సాగుదారుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఆయిల్ ఫెడ్ ఈ మేర నిర్ణయం తీసుకుంది. రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ ఫెడ్ ద్వారా మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టారు. అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం సాగుదారులపై పడకుండా సంస్థ తీసుకున్న ఈ నిర్ణయం క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తోంది. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును భారీగా విస్తరించి, రైతులను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలపాలన్న మంత్రి సంకల్పం ఈ ధరల పెరుగుదలతో మరోసారి స్పష్టమైంది.ఆయిల్ ఫెడ్ ప్రకటించిన ఈ భారీ ఊరటపై రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా పాత ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాల్లో సాగుదారులు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చొరవ చూపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పలుచోట్ల రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. తాము కోరకముందే రికార్డు స్థాయిలో ధర పెరిగేలా కృషి చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన మంత్రికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు భావోద్వేగంతో చెబుతున్నారు. ఈ ధరల పెంపుతో రానున్న రోజుల్లో మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మోడీ, పినరయి విజయన్ ఒక్కటే

**- కేరళంలో ప్రచారంలో**

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



కేరళం, నేటి శుభోదయ ::: ప్రధాని నరేంద్ర మోడీకి, పినరయి విజయన్‌కు తేడా ఏమీ లేదని కేరళంలో సమస్యలకు ఈ ఇద్దరే కారణం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.బుధవారం కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) తరపున రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ముట్టతార వద్ద నిర్వహించిన రోడ్ షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేరళం ప్రజలు తెలివైన వారు, చదువుకున్న వారు. ఇక్కడి ప్రజలు మతతత్వ శక్తులను ఎప్పటికీ అనుమతించరన్నారు. మతతత్వ శక్తులు కేరళంలోకి ప్రవేశించకుండా ఇక్కడి ప్రజలు లక్ష్మణ రేఖ గీశారన్నారు.భవిష్యత్ అపహరించాలని చూస్తున్నారు అని చెప్పారు. నరేంద్ర మోడీ, పినరయి విజయన్ ద్వారా కేరళం భవిష్యత్‌ను అపహరించాలని చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ నాయకులు తమ ఓటు బ్యాంకును పినరయి విజయన్‌కు ట్రాన్స్ఫర్ అయ్యేలా చేస్తూ కేరళంలో కాంగ్రెస్ మిత్రపక్షాలు గెలవకూడదని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించి కేరళంను అభివృద్ధి చేసేవారికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

**- సోనియా వల్లే తెలంగాణ అభివృద్ధి**

సోనియా గాంధీ తెలంగాణను దత్తత తీసుకున్నారని ఆమె చొరవ వల్లే ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకు పోగలుగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీ ఆశీర్వాదం ఆమె మద్దతుతో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఇది కేరళం ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం అని వచ్చిందన్నారు.

**-బిజిబిజీగా సీఎం**

కేరళం ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. ఇవాళ ఉదయం ఉదయం 9.30 గంటలకు ఎస్ ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు జరిగే రోడ్ షోలో పాల్గొన్న ఆయన 11 గంటలకు త్రివేండ్రంలోని భారతన్నూర్ లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కు హాజరయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు పూవాచల్ వద్ద (కట్టక్కడ నుండి పూవాచల్ , వెల్లండ్ వరకు) రోడ్ షో లో పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు అలప్పుజ వద్ద కార్నర్ మీటింగ్ కు హాజరై అనంతరం ఎర్నాకులం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# కంబాలపల్లి గ్రామంలోఉచిత పశు వైద్య శిబిరం



సదాశివపేట ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి :మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఈరోజు గ్రామ సర్పంచ్ ఇందురి భారతమ్మ బాబు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులు అయిన ఆవులు, గేదెలకు గాలికుంటు, గొంతువాపు, చర్మగడ్డల వ్యాధి (లంపీ స్కిన్), పాలరోగం (మెటబాలిక్) వంటి వ్యాధుల నివారణకు టీకాలు మరియు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొని పశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇందురి భారతమ్మ బాబు, ఉపసర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ ఆంజనేయులు, వార్డు సభ్యులు పసుల ప్రభు, ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు రాములు, అశోక్, రసూల్, సూరయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 17 మంది కి 6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్,సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్**



సంగారెడ్డి ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణంలో జగ్గారెడ్డి క్యాంప్ కార్యక్రమంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది . 17మంది లబ్ధి దారులకు సుమారు 6 లక్షల విలువైన చెక్కులు మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జార్జ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్,మహేష్, మహేష్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జన్మదినోత్సవశోభయాత్ర శాంతియుతంగా నిర్వహించాలని డిఎస్పి సత్తయ్య గౌడ్



సదాశివపేట ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట లోగురువారం సాయంత్రంహనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించబోయే శోభయాత్ర శాంతియుతంగా జరపాలని ఆలయ కమిటీ సభ్యులకు డిఎస్పి సత్తయ్య గౌడ్ సూచించారు.శోభయాత్ర జరిగే వీధులను డి.ఎస్.పి, సీఐ వెంకటేశం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు డిఎస్పి సత్తయ్య గౌడ్ ను సీఐ వెంకటేశను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొత్తగొల్ల సోమశేఖర్, చిన్న పటేల్, పవన్ గౌడ్, ఆశి రెడ్డి, భట్కరి ప్రభు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నందుపల్లి లో గ్రామ సభ ఎజెండా సర్పంచ్ దేశపాగ నరసింహ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గ్రామ సభ ఏజండా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 02.04.2026 న గ్రామ సభ నిర్వహణ గ్రామ అభివృద్ధి మరియు ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించుటకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 02.04.2026 న ఉదయం 10:00 గంటలకు గ్రామ సభ నిర్వహించబడుతుంది.గ్రామ సభ గ్రామ అభివృద్ధి ప్రాధాన్యాలు నిర్ణయించుటకు, అమలులో ఉన్న ప్రభుత్వ పథకాల పురోగతిని సమీక్షించుటకు మరియు స్థానిక పాలనలో పారదర్శకత, బాధ్యతను పెంపొందించుటకు ఒక ముఖ్యమైన వేదికగా ఉంటుంది.ఈ గ్రామ సభకు క్రింది వర్గాల తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ మాజీ ఉపసర్పంచ్ మాజీ వార్డు సభ్యులు అందరూ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు.మహిళలు రైతులు యువత స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జి ) సభ్యులు వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు మరియు గ్రామ స్థాయి అధికారులు గ్రామ సభ అజెండా అంశాలు: 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో చేపట్టిన పనుల సమీక్ష ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పై చర్చ పారిశుధ్యం, తాగునీరు, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల సమస్యలపై చర్చ గ్రామ సమస్యలు మరియు పరిష్కారాలపై చర్చ అందరు గ్రామ ప్రజలు తప్పనిసరిగా హాజరై గ్రామ అభివృద్ధికి తమ సూచనలు, సహకారం అందించగలరు. గ్రామ సభ తేది 2-04-2026 సమయం ఉదయం 10:00 గంటలకు స్థలం: గ్రామ. పంచాయతీ కార్యాలయం నందుపల్లి సర్పంచ్ దేశపాగ నర్సింహా

# చింతకుంటపల్లిలో భూ సర్వేకు శ్రీకారం

**భూవివాదాలకు చెక్ పెట్టే దిశగా కీలక అడుగు**



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భూ సర్వే (నక్షా) కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. గ్రామ ప్రజల దీర్ఘకాల కోరిక నెరవేర్చేందుకు రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకుని సర్వే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ నాయకత్వం వహించారు. సర్వేయర్ సాయి ఆధ్వర్యంలో భూముల కొలతలు చేపట్టి, పత్రాలు సరిచూసే పనులు ప్రారంభించారు. ఈ సర్వే ద్వారా భూముల సరిహద్దులు స్పష్టంగా నిర్ణయించబడడంతో పాటు, భూవివాదాలు తగ్గే అవకాశం ఉందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లేష్, పారేష్, శ్రీకాంత్, సుజీవన్ రెడ్డి, వెంకటయ్య, యాదయ్య, సత్తయ్య, శివ, శ్రీనివాస్, నర్సింహా, మహేందర్, వినోద్, రాజేందర్, కృష్ణయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపిన భర్తకు ఏడేళ్లు జైలు శిక్ష, 5 వేలు జరిమానా

ఖమ్మం, కారేపల్లి, నేటి శుభోదయ ::: క్షణికావేశంలో భార్యను చంపిన భర్తకు ఏడేళ్లు జైలు శిక్ష, 5 వేల రూపాయలు జరిమానా విదిస్తూ 4వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి (ఫ్యామిలీ కోర్టు) ఎం అర్చన కుమారి తీర్పు వెల్లడించారు. వివరాలకు వెళితే.. 2025 ఫిబ్రవరి 20 న మధ్యప్రదేశ్ రాష్ట్రందిండోరి ప్రాంతానికి చెందిన నిందితుడు కమలేష్ మరావి (38) అతని భార్య పింకీ మాధవి మిర్చికోత పనులకు నిమిత్తం కారేపల్లి మండలంలక్ష్మీపురం, జైత్రం తండా పంచాయతీ సమీపంలో పలువురు కూలీలతో కలిసి ఉంటున్నారు. ఉదయాన్నే భార్యాభర్తలు గొడవపడి విచక్షణ కోల్పోయిన భర్త కమలేష్ భార్యను విపరీతంగా కొట్టడంతో మృతి చెందింది. బాధితుల ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీస్ స్టేషన్లో క్రైం నెంబర్ 45/2025 ఎస్ సి నెంబర్ 78/2025 సెక్షన్ 105 బిఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ అధికారలు ఇన్స్పెక్టర్ బి తిరుపతి రెడ్డి, ఎస్సై. రాజారాం, అదనపు ప్రభుత్వ న్యాయవాది పి స్వప్న,కోర్టు డ్యూటీ ఆఫీసర్, హెడ్ కానిస్టేబుల్ టి వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (ఎస్ ఐ)) కే శ్రీనివాసరావు, (హెచ్ సి ) శ్రీనివాసరావు హోంగార్డ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీసు అభినందించారు.

# ఆర్థిక సంవత్సరం 2025-26లో ఆస్తి పన్ను రూపాయలు 44.26 కోట్ల వసూళ్లు:అత్తాపూర్ సర్కిల్ డిసి.

రాజేంద్రనగర్,ఏప్రిల్01(నేటి శుభోదయ):అత్తాపూర్ సర్కిల్-20 కార్యాలయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఆస్తి పన్ను రూపాయలు 44.26 కోట్ల వసూళ్లు సాధించింది.గత ఆర్థిక సంవత్సరం 2024-25లో రూపాయలు 40.14 కోట్ల వసూళ్లు జరిగినవి.గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో రూపాయలు 4.12 కోట్ల (సుమారు 10శాతం) పెరుగుదల నమోదైంది.అలాగే,31-03-2026 తేదీన ఒక్క రోజులోనే రూపాయలు 3.54 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లు చేయడం విశేషం.ఆస్తి పన్ను చెల్లించిన అత్తాపూర్ సర్కిల్ ప్రజలందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే వసూళ్లలో సహకరించిన మా ఏఎంసీలు,టీఐలు,బీసీలు,ఇతర సిబ్బందిని అభినందిస్తున్నాము.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో, ఏప్రిల్ 1,2026 నుండి ఏప్రిల్ 30,2026 వరకు ప్రభుత్వం 5శాతం రాయితీ కల్పించింది.ఈ రాయితీ ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన చెల్లింపుదారులకు మాత్రమే వర్తిస్తుంది.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నాము.

# ఘనంగా నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలు

**-భక్తి శ్రద్ధలతో సాగిన గీతా పారాయణం**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో బుధవారం హనుమాన్ జయంతి సందర్భంగా కిషన్ ప్రభు గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్త బృందం సమిష్టిగా హనుమాన్ చాలీసా పారాయణం చేయడంతో పాటు గీతా పారాయణం, లక్ష్మీ అష్టోత్తరాలు, విష్ణు సహస్రనామాలను భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గురుబోధ రంగదాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ నినాదాలతో గ్రామమంతా మారుమోగి భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి సమస్త అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి స్వామి, మాజీ అధ్యక్షులు శివరాములు , శంకర్ జీ , చిత్ రెడ్డి నరసింహారెడ్డి, పీఠాధిపతి ఆంజనేయులు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ , మహిళా బృందం, గ్రామ సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, దీప్తి సర్పంచ్ రవి, అన్నదాత లచ్చిరామ్ నాయక్, జ్ఞానేశ్వర్ స్వామి, గ్రామ పెద్దలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 46 డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ నందు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సుమారు 29.50 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు సిమెంట్ రోడ్లు పనులను బుధవారం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే మంత్రి తుమ్మల ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి వర్యులు తుమ్మల రాజీ పడరని గుర్తుజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల కి, యువ నాయకులు తుమ్మల యుగంధర్ కి, మేయర్ కి, కమిషనర్ కి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, కురుమ సంఘం అధ్యక్షులు మరాటి రమేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం రమేష్, శాలివాహన సంఘం అధ్యక్షులు శనిగరం ఉప్పలయ్య, రజక సంఘం అధ్యక్షులు గోనెల రవిశంకర్ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, కాటం యాదయ్య, జెట్ట కృష్ణయ్య, బాల్దె నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, మోటె పాపులు, దయ్యాల రాం మల్లేశం, కెమిడి శ్రీనివాస్, మంగ యాదయ్య, బిజ్జ నరసింహ స్వామి, మరాటి యాదయ్య, తుపాకుల మధు, చిందం సైదులు, ఎమ్మె రాంబాబు, ఏనుగు వినయ్, మోటె కుమార్, చల్లా సైదులు, కర్రె జనార్ధన్, ఊటుకూరి ఆంజనేయులు, మోటె ప్రవీణ్, రుద్ర సదానందం ఇంజనీరింగ్ అధికారులు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన యోగా శిక్షణ కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ ::: పీఎం శ్రీ గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఖమ్మం రూరల్ పీఎం శ్రీ గొల్లగూడెం గిరిజన ఆశ్రమం పాఠశాలలో బాలికలకు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమం బుధవారం నాటితో ముగిసింది. నాలుగు మాసాల పాటు బాలికలకు యోగ టీచర్ కోమాకుల సీతారాములు శిక్షణ ఇచ్చారు . విద్యార్థులు తమ చదువుల నుండి ఒత్తిడి తగ్గించుకోవడానికి జ్ఞాపకశక్తిని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి యోగ ఉపకరిస్తుందన్నారు . విద్యార్థులు నిరంతరం యోగా సాధనను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా యోగా విన్యాసాలను ప్రదర్శించి అబ్బురపరిచారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ యోగ టీచర్ కోమాకుల సీతారాములు, కల్పన, పంజాల ఐలయ్య , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా భాధ్యతలు చేపట్టిన షేక్ షాజహాన్ పర్వీన్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 01( నేటి శుభోదయ),మార్చి 26 న కొత్తగూడెం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2026 - 27 ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ - 1 గా పోటి చేసి ఘన విజయం సాధించిన సీనియర్ మహిళ న్యాయవాది షేక్ షాజహాన్ పర్వీన్ నేడు భాధ్యతలు స్వీకరించారు. గత 16 సంవత్సరాలుగా న్యాయవాదా వృత్తి లో ఉన్న షాజహాన్ పర్వీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మొట్టమొదటి ఉపాధ్యక్షరాలు గా గెలిచి చరిత్ర సృష్టించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు చేతులు మీదిగా నియమకం పత్రం అందుకున్న పర్వీన్ తనపై నమ్మకం తో తనకు ఓటువేసి గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభ్యున్నతి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని షాజహాన్ పర్వీన్ తెలిపారు.

## మద్యం బానిసనికి రోడ్డున పడుతున్న కుటుంబాలు

**- మద్యం పై ఉక్కుపాదం అవసరం - బెల్ట్ షాపులకు మద్యం తరలింపు అరికట్టాలి**

**- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్**

**- రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు**



నారాయణఖేడ్ ఏప్రిల్ 1 నేటి శుభోదయ ప్రతినిధి:ప్రస్తుతం సమాజంలో మద్యం బానిసత్వం రోజు రోజుకు పెరుగుతూ అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తోందని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం వ్యసనం కారణంగా కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, మహిళలు మరియు పిల్లలపై హింస పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రోజువారీ కూలీలు సంపాదించిన డబ్బును మద్యం కోసం ఖర్చు చేస్తుండటంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ప్రత్యేకంగా గ్రామాలు, తాండాలలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు మద్యం వినియోగాన్ని మరింత పెంచుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ బెల్ట్ షాపులకు తెల్లవారుజామున నుండే మద్యం సరఫరా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అలాగే యువత మద్యం బానిసత్వానికి లోనవకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడాలంటే మద్యం పై ఉక్కుపాదం అవసరమని ఆయన స్పష్టం చేశారు. మద్యం మత్తులో విషాదకర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కంగ్టి మండలం చౌకన్‌పల్లి గ్రామంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగిన ఘటన చోటుచేసుకుందన్నారు. ఇలాంటి ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఎక్సైజ్ శాఖ వెంటనే స్పందించి మద్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని డిమాండ్ చేశారు.

## పల్లవి మోడల్ స్కూల్ విద్యా సేవలో మరో మైలురాయి





నేటి శుభోదయ వికారాబాద్ 01ఏప్రిల్ :వికారాబాద్ పట్టణంలో విద్యారంగానికి మూడు దశాబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖ విద్యావేత్త విశ్వభారతి డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ జి. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లవి మోడల్ స్కూల్ స్థాపనకు శ్రీకారం చుట్టడం స్థానిక విద్యాభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఇప్పటికే జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలను విజయవంతంగా నిర్వహిస్తూ అనేక మంది ప్రతిభావంతుల్ని తీర్చిదిద్దిన ఆయన, ఇప్పుడు పాఠశాల స్థాయిలోనూ నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో ముందుకు రావడం విశేషంగా భావిస్తున్నారు.ఈ పాఠశాల బ్రోచర్‌ను వికారాబాద్ పట్టణంలోని పవిత్రక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా విడుదల చేయడం కార్యక్రమానికి ఆధ్యాత్మిక గౌరవాన్ని తీసుకొచ్చింది. ఈ వేడుకలో సుధాకర్ రెడ్డి మిత్రులు, సహచరులు, విద్యాభిమానులు పాల్గొని పాఠశాల విజయవంతం కావాలని ఆశీర్వదించారు. పల్లవి మోడల్ స్కూల్ ద్వారా విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమగ్ర వ్యక్తిత్వ వికాసం అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు.వికారాబాద్ విద్యా రంగంలో కొత్త ఆశలు నింపుతున్న ఈ పాఠశాల, భవిష్యత్‌లో ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దే కేంద్రంగా ఎదగాలని స్థానిక ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. విద్యకు విలువలు జోడించి సమాజానికి బాధ్యతగల పౌరులను అందించే విద్యాసంస్థగా పల్లవి మోడల్ స్కూల్ ఎదగాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన దెప భాస్కర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దెప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు డా!!. గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తి . గడ్డం చంద్రకళ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు &టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజ్ గౌడ్, పందుల, వెంకటేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్ వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం మండలం, వి వెంకటాయపాలెం గ్రామ పంచాయతి కి చెందిన మూడు కృష్ణ, ప్రియాంక దంపతులకు ట్విన్స్ బాబు, పాప పుట్టిన సందర్భంగా జగ్యతండా అంగన్వాడీ స్కూల్ కి 5 చైర్స్ డొనేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు , అంగన్వాడీ టీచర్స్ కే కవిత, ఎం విఏ షాలిని, హెల్త్ స్టాఫ్ ఏఎన్ ఎం పుష్ప ,కృష్ణ , ఆశ అశ్విని మదర్స్ ,పాల్గొన్నారు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ తరపున టీచర్స్ , తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బారికేడ్ల వితరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 01 నేటి శుభోదయ :జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బారికేడ్లను,హోర్డింగులను వితరణ చేశారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా వీటిని లాంఛనంగా అందజేశారు.బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలికల లింగ నిష్పత్తిని పెంచేందుకు ప్రజలలో అవగాహన పెంపొందించేలా బారికేడ్లు,హోర్డింగులు అందజేయడం అభినందనీయమని ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా సాధికారత విభాగం వారిని ప్రశంసించారు.బాలికలు,మహిళల సహాయం కోసం ఉద్దేశించిన హెల్ప్ లైన్ నెంబర్లతో రూపొందించిన హోర్డింగ్ లను కలెక్టర్ పరిశీలించారు.వీటిని నగరంలోని ప్రధాన కూడళ్లు,రద్దీ ప్రదేశాలలో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణకు ఇవి ఉపకరించడంతో పాటు మహిళా సాధికారత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందేందుకు దోహదపడతాయని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి పద్మ అనిల్,మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు పిల్లలకు అందివ్వాలి

**: మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 01 నేటి శుభోదయ:పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు పిల్లలకు అందజేయయాలని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ పరిధి మహేశ్వరంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్ట్ మరియు సిడిపిఓ మధురిమ ఆధ్వర్యంలో.అంగన్వాడి పిల్లల తల్లులతో వంటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో గర్భిణీ బాలింత స్త్రీలతో పాటు ప్రీస్కూల్ పిల్లలకు కూడా ప్రతిరోజు పాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని..దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు పిల్లలకు అందజేయడం ద్వారా నేటి ఆరోగ్యవంతమైన పిల్లలు రేపటి ఆరోగ్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో వంట గదుల పరిశుభ్రత,తాగునీటి శుద్ధి మరియు పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.సిడిపిఓ మధురిమ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీగా నమోదైనప్పటినుండి 5 సంవత్సరాల పిల్లల




వరకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటల విద్యను అందిస్తున్నామని.ప్రతి అంగన్వాడీ కేంద్ర పరిధిలో గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి వచ్చేటట్లు ఏఎల్ యంఎస్ సి కమిటీ చైర్మన్,సభ్యులు సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్స్,సిడిపిఓ పరిశీలించారు.అనంతరం వంటలు చేసిన పిల్లల తల్లులకి మున్సిపల్ చైర్ పర్సన్, సిడిపిఓ బహుమతులను ప్రధానం చేశారు.అదేవిధంగా 14,15వ వార్డులోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పారిజాతం, మున్సిపల్ కౌన్సిలర్స్ ఏవూరి శ్రీనివాస రెడ్డి,బుస శిరీష రాజు,శ్రీరామోజు రోజారాణి,పొన్నాల మనీష ప్రకాష్,అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి,రాధ,శిరీష,కవిత,రమ,సజాత,రాణి,అరుణ,సుశీల,పద్మ,కళ్యాణి,అంగన్వాడీ పిల్లల తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రణాళిక


**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం**

**- రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రబీ (యాసంగి) సీజన్ 2025-26 నందు ఖమ్మం జిల్లాలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ 2025-26 లో ఖమ్మం జిల్లా పరిధిలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉంటుందని, రైస్ మిల్లర్లు కనీసం లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దింపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి గన్ని సంచుల సేకరణ సమయంలో చెక్ చేసి నాణ్యత అంశం సర్టిఫై



చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. మిల్ పాయింట్ వద్దే గన్ని సంచుల నాణ్యత పరిశీలన ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం రవాణా సంబంధించి పెండింగ్ బకాయిల బిల్లు సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదమని తెలిసిన పట్టించుకోని నాధులు లేర

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి 01.:సిరికొండ మండలం పందిమడుగు వెళ్లే రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. గత నెలలో గుంతలో పడి ముగ్గురు ప్రయాణికులు గాయాల పాలయ్యారు. వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆర్అండ్ బి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని కోరుచున్నారు.

## శాస్త్రిపురం కాలనీ సర్వే నెంబర్ 134/20లో సుమారు 6500 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ స్థలాన్ని కబ్జా

**పార్కు స్థలంలో అక్రమంగా నిర్మించిన**

**భారీ భవనలను కూల్చివేసిన హైడ్రా కమిషనర్**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 1(నేటి శుభోదయ):అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రిపురం కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 134/20లో సుమారు 6500 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ స్థలాన్ని కబ్జా చేసి భారీ భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందని హైడ్రాధికారులు తెలిపారు.ఈ విషయమై హైడ్రా కమిషనర్ కు శాస్త్రిపురం కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 134/20లో సుమారు 6500 గజాల విస్తీర్ణంలో ఉన్న పార్క్ స్థలాన్ని కబ్జా చేసి భారీ భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందని స్థానికులు ఫిర్యాదు చేశారు.అనంతరం రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆపరేషన్ ప్రారంభించారు.అక్రమంగా నిర్మించిన నాలుగు నుండి ఐదు అంతస్తుల భవనాలను జేసీబీల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.ఆభవనాలను పూర్తిగా నేలమట్టం చేస్తూ అధికారులు ముందుకు సాగరు.ఈ చర్యలతో కాలనీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇకముందు ఎవరైనా పార్కులు చెరువులు కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే నిర్దాక్షంగా కూల్చివేయడం జరుగుతుందని హైడ్రా ధికారులు హెచ్చరించారు.

## క్రీడాకారుల ప్రతిభకు వేదికగా వాలీబాల్ టోర్నమెంట్

**క్రీడలతో ఐకమత్యం, మానసిక ఉల్లాసం పెరుగుతాయి ఎమ్మెల్సీ నవీన్ కుమార్**

**యువ క్రీడాకారులను ప్రోత్సహించిన ప్రజాప్రతినిధులు**



కేశంపేట, నేటి శుభోదయ:"క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయి" అని నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని, స్వయంగా కొద్దిసేపు వాలీబాల్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ, గ్రామ స్థాయి పోటీలను క్రీడాకారులు ఒక మంచి వేదికగా ఉపయోగించుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో పోటీ తత్వం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ టోర్నమెంట్‌లో



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జట్లు పాల్గొంటుండగా, రెండు రోజుల పాటు పోటీలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, లింగం దాన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్, పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, వీర్లపల్లి సర్పంచ్ పాండు, భైర్కాన్ పల్లి సర్పంచ్ కుటుంబ సభ్యులు, తూర్పుగడ్డ తండా సర్పంచ్ ఢౌర్యా నాయక్, అలాగే పలువురు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలకోసం ఆమరణ దీక్షకు టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధం

**- జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏ ఉద్యమమైనా రెడీ**

**- దశల వారీ పోరాటానికి ఫెడరేషన్ కార్యాచరణ**

**- అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలపైనా పోరాటం**

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్-హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమవుతోందని వెల్లడించారు. ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఇండ్ల స్థలాల సాధన కోసం దశల వారీ పోరాటాలు చేపడుతామని తెలిపారు. తొలుత సంతకాల సేకరణతో కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతామని అన్నారు. ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలు, కలెక్టరేట్ ముట్టడి, అంతిమంగా ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని వెల్లడించారు. అలాగే అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, స్కూల్, కళాశాలల ఫీజుల్లో రాయితో,తదితర అంశాలపై కూడా సమావేశం చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డులు అత్యవసర పరిస్థితుల్లో ఏరకంగానూ జర్నలిస్టులకు ఉపయోగపడటం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు సైతం హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ల విషయంలో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక కార్డులు ఇస్తున్నామని ప్రకటిస్తూనే... మరోవైపు నిబంధనల పేరుతో ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల కార్డులు ఉంటే వాటిని 44 వేలకు పెంచుతున్నట్లు ప్రకటిస్తూ... అర్హతలు, నిబంధనల పేరుతో కోత విధించే చర్యలు ఏమాత్రం సహించరానివని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కొనసాగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ కొనసాగే నిరసన కార్యక్రమాలు అన్నింటికీ జర్నలిస్టులు జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం ఇండ్ల స్థలాల కోసం ఇటీవల 14 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేసిన సంఘం సభ్యుడు కొరకొప్పుల రాంబాబును జిల్లా కమిటీ సన్మానించింది. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ బాలకృష్ణ, నలుబోల మధుశ్రీ, జిల్లా సహాయ కార్యదర్శులు కూరాకుల గోపి, జక్కంపూడి కృష్ణ, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణేష్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్షులు తురగ మూర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దగ్గుబాటి మాధవరావు, నూకల రామచంద్రమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు షేక్ జానీ పాషా, కొత్త యాకేష్, మోహన్ రావు, బంకా వెంకటేశ్వర్లు, కె అచ్చిరెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మీరు గెలవడం సంతోషం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


**ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి జగన్మోహన్ రెడ్డి**

**నూతన బార్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 01 :మీరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందడం సంతోషమని, న్యాయవాదుల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం కూడా అందిస్తాననిషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నూతనంగా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన సీనియర్ న్యాయవాది బి జగన్మోహన్ రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు సబియా సుల్తానా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసమూర్తి తదితరులు ఎమ్మెల్యేను కలుసుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే కూడా నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సత్కరించారు. అనంతరం అంబలి కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, పురుషోత్తం రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులతో పాటు బార్ అసోసియేషన్ నాయకులు రహీం, జయమ్మ, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..


## నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్, నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్టుగా అన్నారు మూడుముళ్ల బంధం అంటే ఒక పవిత్రమైన బంధం అని ఒక్కసారి వివాహం జరిగిందంటే ఎప్పటికీ దాంపత్య జీవితం ఉంటుందని అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బూర్గుల నవీన్ కుమార్ తో పాటు పలువురు యొక్క శుభకార్యం లో పాల్గొన్నట్టు తెలియజేశారు

## మంథని ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

### వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి



మంథని, ఏప్రిల్ -01, నేటిశుభోదయ : మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలను సందర్శించిన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వసతులను అడిగి తెలుసుకోన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కి అధిక సంఖ్యలో పేద ప్రజలు వస్తారని వారికీ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందించడం మన భాద్యత అని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక వర్గ సభ్యులు మారుపాక నిహారిక, ఎల్లంకి వంశీధర్, కాంగ్రెస్ నాయకులు వేముల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీఓ తారాచంద్

### నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం



(నేటిశుభోదయ) ఏప్రిల్ 01.:సిరికొండ మండలంలోని హుస్సేన్ నగర్, గడ్కోల్, రామడుగు గ్రామలలోని అంగన్వాడి కేంద్రాలను బుధవారం మండల పరిషత్ అధికారి తారచంద్ పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించలన్నరు. ఒంటిపూట బడులు కావడంతో సమయపాలన పాటించాలన్నారు. రిజిస్టర్ తనిఖీ చేశారు. పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం గూడెంలో

### వి.హెచ్.ఎన్.డి కింద పౌష్టిక ఆహారం పంపిణీ

### ఏప్రిల్ 01, బుధవారం చిన్నంబావి మండలం



వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండలంలోని గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఈరోజు గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం వి.హెచ్.ఎన్.డి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ సమావేశం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు, సలహాలు అందించారు.అంగన్వాడి టీచర్ పార్వతమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం అవసరాన్ని వివరించారు. గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతి నెల హాస్పిటల్లో తనిఖీలు చేయించుకోవాలని, అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శోభ, యూపీఎస్ స్కూల్ హెడ్మాస్టర్ నరేందర్, గ్రామపంచాయతీ సెక్రటరీ విక్రమ్ యాదవ్, అంగన్వాడీ టీచర్ పార్వతమ్మ, ఆశా వర్కర్లు యశోద బాయి, రామచంద్రమ్మ, గ్రామస్తులు ఫాతిమా, నారాయణ, బాలస్వామి, కుమ్మరి నరసింహ, లక్ష్మి, కురుమూర్తి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుల్తాన్ పల్లి గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించలని ఏఇకి వినతి

### :సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్.



రాజేంద్రనగర్,ఏప్రిల్ 1(నేటి శుభోదయ):సుల్తాన్ పల్లి గ్రామంలో ఉన్న కరెంటు సమస్యలను పరిష్కరించాలని శంషాబాద్ మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ను కలిసి వినతి పత్రం అందచేసిన గ్రామ సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు ఇస్తారి,వార్డు సభ్యులు మనీషా జనార్ధన్,రాజు గౌడ్,నర్సింగ్ ముదిరాజ్,స్వప్న సిద్ధయ్ నాయకులు మైలారం రాజు, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పేట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి కి ముదిరాజ్ కులస్థుల ఆత్మీయ సన్మానం



మంథని, ఏప్రిల్-01,నేటి శుభోదయ:మంథని మున్సిపల్ ఎన్నికల్లోఇటీవల ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తు మీద పోటీ చేసి పెద్దపల్లి జిల్లా లోనే రికార్డ్ స్థాయిలో అత్యంత భారీ మెజారిటీ గెలుపొందిన పోతరవేని శ్రీలతక్రాంతి ని బుధవారం బోయిన్ పేట్ కు చెందిన ముదిరాజ్ కుల పెద్దమనుషుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం పోతరవేని శ్రీలతక్రాంతి మాట్లాడుతూ బోయిన్ పేట్ అభివృద్ధి కి నిరంతరం కృషిచేస్తామని ఇంతటి ఘన విజయాన్ని అందించిన బోయిన్ పేట్ 6వార్డ్ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పేట్ ముదిరాజ్ కుల పెద్దమనుషులు,మహిళలు ముదిరాజ్ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో హాజరైన రూరల్ శాసన సభ్యులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఏప్రిల్ 01.:నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బుధవారం సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో పర్యటించారు. మాజీ సొసైటీ చైర్మన్ రాము నాయక్ మనవరాలీ వివాహ మహోత్సవానికి హాజరైన ఆయన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిరికొండ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో భూ భారతి ఫిర్యాదులు, ఇతరత్ర సమస్యల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్వో రవీందర్ రావును పలు వివరాలను అడిగి తెలుసుకున్నరు. అలాగే కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు, ఇతర ప్రముఖులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి, దీవకొండ,బండి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లు రైల్వే మంత్రికి వినతిపత్రం అందజేత

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణలోని మహబూబాబాద్లో మంజూరైన మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోను (అంచనా వ్యయం 908.15 కోట్లు)తక్షణమే ప్రారంభించాల్సిందిగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) పరిధిలో ప్రస్తుతం అమలుకు సిద్ధంగా ఉన్న కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అయిన వరంగల్ మహబూబాబాద్ సెక్షన్ కోసం మంజూరైన మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లతో కలిసి మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారు.వారు పార్లమెంటులోని ఛాంబర్ లో బుధవారం సాయంత్రం రైల్వే మంత్రితో సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ రైల్వే అంబ్రెల్లా వర్క్ కింద 908.15 కోట్ల రూపాయల గణనీయమైన బడ్జెట్ కేటాయింపుతో అధికారికంగా మంజూరు చేసిన విషయాన్ని వారు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సదుపాయం భారతీయ రైల్వేకు ఒక వ్యూహాత్మక అవసరమని,ఇందులో ఫ్రైట్ రోలింగ్ స్టాక్ కోసం పీరియాడిక్ ఓవర్హాలింగ్,రెగ్యులర్ ఓవర్హాలింగ్, సిక్ లైన్ రైలు తనిఖీ సౌకర్యాలు



చేర్చబడ్డాయన్నారు.ఈ జాతీయ ప్రాధాన్యతకు మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాలోని అనంతారంలో 409.01 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించడానికి ఇప్పటికే చర్యలు చేపట్టిందని వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అవసరమైన భారీ మౌలిక సదుపాయాలకు అనువుగా, కొండ, మైదాన ప్రాంతాలు రెండింటినీ కలిగి ఉన్న స్థల ప్రణాళికను సిద్ధం చేశారని తెలిపారు.ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత కలిగి భూమి అందుబాటులో ఉందన్నారు.అయితే,రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2025 నాటికి భూమి కేటాయింపును లాంఛనంగా తెలియజేసినప్పటికీ, అనంతారం సైట్లో ప్రణాళిక దశ నుండి క్షేత్రస్థాయి అమలుకు పరివర్తన స్తంభించిపోయిందని ఎంపీ వద్దిరాజు ఆందోళన వ్యక్తం చేశారు.మౌలిక సదుపాయాల ఈ డిపో నిర్మాణాన్ని వేగవంతం చేయడం ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్కు అనుగుణంగా ఉందని వినతిపత్రంలో వివరించారు. ఇది అధిక రద్దీ గల ఈ కారిడార్ దేశంలోని సరుకు రవాణా వాహనాలకు నిరాటంకమైన లాజిస్టిక్స్, నిర్వహణను నిర్ధారిస్తుందన్నారు.ఈ ప్రాజెక్ట్ ఏర్పాటులో జాప్యం వల్ల మహబూబాబాద్ స్థానిక యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలతో సహా, ఈ ప్రాంతానికి చేకూరే ముఖ్యమైన సామాజిక-ఆర్థిక ప్రయోజనాలను నిలిపివేస్తోందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు.భారతీయ రైల్వేల పరివర్తనలో మీ దార్శనికతను దృష్టిలో ఉంచుకుని, పెండింగ్లో ఉన్న పరిపాలనా అనుమతులను వెంటనే మంజూరు చేయాల్సిందిగా ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ సైట్లో క్షేత్రస్థాయి అమలు, పునాది పనులను ఎటువంటి జాప్యం లేకుండా ప్రారంభించేలా రైల్వే బోర్డును దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ను ఆదేశించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.మహబూబాబాద్, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈ ప్రాజెక్టును ప్రగతికి చిహ్నంగా ఎదురుచూస్తున్నారని, మీ మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్టు త్వరలోనే కార్యరూపం దాల్చుతుందన్న ఆశాభావంతో ఉన్నట్లు ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు చెప్పారు.

## సెగ్గం రాజేష్ ను సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్



మంథని , ఏప్రిల్ -01, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సేగ్గం రాజేష్ ను బుధవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి, ఇందారపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఖాజాగూడా లో డ్రైనేజ్ సమస్య పై వినతి పత్రం





సైబరాబాద్ నేటి శుభోదయ .. ఖాజాగూడ ఒక్రిడ్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద గల స్పర్శ హాస్పిస్ కాన్సర్ హాస్పిటల్ దగ్గర ఉన్న రైన్ వాటర్ డ్రైన్ నుండి మధ్యరాత్రి దుర్గంధభరిత నీరు పొంగి పొర్లుతూ మెయిన్ రోడ్డుపై ఖాజాగూడ మునిసిపల్ గ్రౌండ్ వరకు ప్రవహించడం జరుగుతున్నది. ఆ సమస్యని డిప్యూటీ జోనల్ కమిషనర్ కు దేవరకొండ బాలకృష్ణ వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. క్షేత్ర స్థాయి పర్యటన చేసి సమస్య పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది.

## ఓసిఎం-1 సిహెచ్పిలో సమ్మర్ మజ్జిగ పాకెట్ల పంపిణీ



మంథని/రామగిరి, ఏప్రిల్-01 నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగరేణి సంస్థలోని ఓ సి ఎం-1 సిహెచ్పిలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా సమ్మర్ మజ్జిగ పాకెట్లను ఉద్యోగులకు బుధవారం పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సిహెచ్పి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, డ్రైవర్లకు మజ్జిగ పాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్పి డివైజీఎంలు కాశివిశ్వేశ్వర, గవ్వల శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఏఐటియుసి పిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్, ఐఎన్ టియుసి ఇంచార్జీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పోతు వెంకటేశం, సేఫ్టీ కమిటి సభ్యులు రంగా వేణు, షిఫ్ట్ ఇంచార్జీ పొన్నాల సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిద్ధ లింగయ్య, టెంపుల్ కమిటీ సభ్యులు నీర్ల రవీందర్తో పాటు ఏఐటియుసి, ఐఎన్ టియుసి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యదర్శి శరత్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించిన వారణాసి వెంకటేష్



నేటిశుభోదయ: తలకొండపల్లి:తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కార్యదర్శి శరత్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వానరాసి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కార్యదర్శి శరత్ కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా నుండి వచ్చి ప్రతిక్షణం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, రాజు,శేఖర్ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## కోటపల్లి మండలం మోత్కుపల్లి గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు



నేటి శుభోదయ వికారాబాద్ 01 ఏప్రిల్ :వికారాబాద్ జాతీయ స్థాయిలో గ్రామాభివృద్ధి మరియు సమగ్ర పరిపాలనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయతీలకు ప్రదానం చేసే ప్రతిష్టాత్మక దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారం ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైంది. రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలు ఈ అవార్డుకు ఎంపిక కాగా, వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం మోత్కుపల్లి గ్రామ పంచాయతీ “మంచి పరిపాలన” విభాగంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. మోత్కుపల్లి గ్రామ పంచాయతీ గ్రామ ప్రజలకు అవసరమైన పౌర సేవలను సులభంగా అందించే దిశగా పలు వినూత్న చర్యలు చేపట్టింది. గ్రామ ప్రజలందరికీ ఇంటి దగ్గరే ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ఆదాయం-వ్యయాల వివరాలు, అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ పారదర్శకతను పెంపొందించింది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థులకు చేరవేసే విధంగా సమగ్ర చర్యలు చేపట్టి, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లింది.గ్రామ సభలు మరియు పంచాయతీ సమావేశాలను ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించడం, పంచాయతీ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడం, గ్రామ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం వంటి అంశాలు ఈ అవార్డు సాధనకు ముఖ్య కారణాలుగా నిలిచాయి.ఈ విజయంపై తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ హర్షం వ్యక్తం చేస్తూ మోత్కుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలను అభినందించారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన మండల మరియు జిల్లా స్థాయి అధికారులను కూడా ప్రశంసించారు.ఈ అవార్డు మోత్కుపల్లి గ్రామానికి మాత్రమే కాకుండా వికారాబాద్ జిల్లాకు మరియు తెలంగాణ రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకువచ్చిన విశిష్ట సాధనగా నిలిచింది.

## 12 వ వార్డుసభను జయిప్రదం చేయండి



వైరా నేటి శుభోదయ:వైరా లోఈరోజు అనగా 2042026 గురువారం ఉదయం 10 గంటలకి గాంధీచౌ క్ దగ్గర12వార్డు లో ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా వార్డు సభ జరుగును. ఇట్టి వార్డు సభలోవున్న ప్రజలు సభ్యులు ముఖ్య సమావేశం కలదు. ప్రభుత్వం అందించే పథకాలు అనగా ఇందిరమ్మ ఇల్లు, ఉచిత కరెంటు, వృధాప్య పింఛను, ఒంటరి మహిళా పింఛను, వికలాంగుల పించను కి అర్హులు అయి అందని వారు గ్రామ సభకి హాజరు అయి దరఖాస్తు చేసుకోగలరని 12 వ వార్డు కౌన్సిలర్ తెలిపారు. సమస్య లు ఉంటే తెలియ చేసుకోగలరుఅని కౌన్సిలర్ ఎం సునీత తెలిపారు. ఈ వార్డు సభలో గాంధీచౌక్ అభివృద్ధికి సలహాలు సూచనలు కూడా తీసుకుంటామని ఆమె తెలిపారు.కావున ప్రజలందరూ ఈ వార్డు సభలో పాల్గొని సద్వినియోగంచేసుకోవలసిందిగాసునీత తెలిపారు

## 20 ఏళ్లుగా వెలగని వీధి దీపాలు

### 8 వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య కృషితో విద్యుత్ కల నెరవేరిన శుభవేళ




వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు బంకు కాలనీ.ఓ వీధిలో వీధి దీపాలు లేక 20 ఏళ్లుగా. ఆ వీధి విద్యుత్ కాంతుల వెలుగు జాడ లేక.చీకట్లోనే ఉంది.ఆ వీధిలోని కుటుంబాలు చుట్టూ ఉన్న చెట్టు పుట్టల నుండి.విష సర్పాలు సంచారంతో బిక్కు బిక్కున జీవించాల్సిన పరిస్థితి వారిది నూతనంగా ఎన్నికైన ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మానవత్వంతో స్పందించారు.వీధి దీపాలు వెలిగేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీధి దీపాల ఏర్పాటుకు కావలసిన సామాగ్రిని సమకూర్చారు.ఎట్టకేలకు చిలకా చిన్న కోటయ్య కృషితో ఆ వీధిలో వీధి దీపాల వెలుగుతో ఆ వీధి లోనే కుటుంబాల కళ్ళల్లో వెలుగు కాంతులు విరజిల్లాయి కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వీధిలోని లైట్లను స్విచ్ ఆన్ చేసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు..20 ఏళ్లుగా తాము పడుతున్న పరిస్థితిని గుర్తించి.సమస్యను పరిష్కరించి న కౌన్సిలర్ చిలకా చిన్నకోటయ్యకు ఆ వీధి కుటుంబాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మూడుముక్కల కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఎదుగుదల సాధ్యమా

**గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో క్యాడర్ బిఆర్ఎస్ ఎక్కువ కాంగ్రెస్ తక్కువ**
**మూడుముక్కల కార్పొరేషన్లలో ఏ పార్టీకి మేయర్ పీఠం వరించనుంది**
**గత 12 ఏండ్లుగా చతకిలబడ్డ కాంగ్రెస్ క్యాడర్ మళ్లీ పునర్ వైభవం వచ్చేనా**
**కాంగ్రెస్ మంత్రులంతా వసూళ్ల రాజ్యమే**
**క్యాడర్ను పట్టించుకునేది ఎవరు బిజెపి పార్టీ ఆరోపణలు**
**కాంగ్రెస్ పార్టీ హామీలు ఎక్కువ అమలు తక్కువ**
**మూడు కార్పొరేషన్లలో త్వరలో ఎన్నికలు పెట్టండి**
**ఎవరి సత్తా ఏంటో తేల్చుకుందాం అంటున్న ప్రతిపక్షాలు**





గంగి కృష్ణ హైదరాబాద్ ఏప్రిల్ 01(నేటి శుభోదయ) తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్స్ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి మహానగరాలు రాష్ట్ర ఆర్థిక, రాజకీయ కేంద్రాలుగా ఉన్న నేపథ్యంలో, ఇక్కడి రాజకీయ సమీకరణాలు రాష్ట్ర రాజకీయాలపై కూడా ప్రభావం చూపుతాయి. ఈ నేపథ్యంలో మూడు కార్పొరేషన్ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ స్థితి, భవిష్యత్తు అవకాశాలు, ప్రజాభిప్రాయం వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

గత కొన్నేళ్లుగా గ్రేటర్ పరిధిలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) బలమైన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి వచ్చిన విజయాలు, స్థానిక నాయకత్వం, క్యాడర్ బలం వంటి అంశాలు దానికి అనుకూలంగా మారాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నగర ప్రాంతాల్లో బలహీనంగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో కొంత బలం ఉన్నప్పటికీ, నగర రాజకీయాల్లో కాంగ్రెస్ పట్టు సడలినట్టే కనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ పార్టీ తిరిగి తన బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మూడు కార్పొరేషన్లలో క్యాడర్ పెరుగుదల సాధ్యమా అనే ప్రశ్నకు సమాధానం కోసం చూస్తే, కొన్ని సంకేతాలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీకి కొంత మద్దతు పెరిగినట్లు తెలుస్తోంది. అయితే ఈ మద్దతు నగరాల్లో ఎంతవరకు స్థిరపడుతుందన్నది ముఖ్య ప్రశ్న అంటున్న రాజకీయ నిపుణులు. ప్రజల దృష్టిలో పార్టీపై నమ్మకం ఏర్పడటం అత్యంత కీలకమని, ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో చాలా మంది ప్రజలు అభివృద్ధి, మౌలిక వసతులు, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా చూస్తున్నారు. ఈ అంశాల్లో స్పష్టమైన ఫలితాలు చూపగలిగితేనే కాంగ్రెస్ పార్టీకి నగరాల్లో ఓటు బ్యాంక్ పెరగడానికి అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు ఉన్నప్పటికీ, నగర అభివృద్ధిలో కొన్ని ప్రాజెక్టులు అమలు చేయడం వల్ల ఆ పార్టీకి ఒక స్థాయి మద్దతు ఉంది. రోడ్లు, ఫ్లైఓవర్లు, ఐటి రంగ అభివృద్ధి వంటి అంశాల్లో చేసిన పనులను బిఆర్ఎస్ తరచూ ప్రస్తావిస్తోంది. అయితే కొందరు విమర్శకులు ఈ అభివృద్ధి సమానంగా జరగలేదని, కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైందని అంటున్నారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా అభివృద్ధి పనుల కంటే హామీల అమలుపై ఎక్కువ దృష్టి పెట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసినప్పటికీ, మిగతా హామీల అమలులో ఆలస్యం ఉందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. కాంగ్రెస్ మంత్రులు తరచూ ఇదే అంశాన్ని ప్రస్తావించడం కూడా ప్రజల్లో మిశ్రమ స్పందనను కలిగిస్తోంది. ఒకవైపు ఇది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రచారం చేసే ప్రయత్నంగా కనిపిస్తే, మరోవైపు అభివృద్ధి పనులపై స్పష్టత లేకపోవడం వల్ల విమర్శలకు తావిస్తోంది. ఇంకా ఒక ముఖ్య విమర్శ ఏమిటంటే, ప్రభుత్వంలో వసూళ్లు ఎక్కువగా జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్న, కొన్ని వర్గాలు ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తున్నాయని, రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ ఆరోపణలకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో విశ్వాసం పెంచుకోవాలంటే పారదర్శకత చాలా అవసరం. మరోవైపు, కాంగ్రెస్ నాయకుల మాటలు ఎక్కువగా ఉండి, పనులు తక్కువగా ఉన్నాయనే విమర్శ కూడా వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వేగం పెంచకపోతే, ఈ విమర్శలు మరింత బలపడే అవకాశం ఉందని, అయితే కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా ప్రతికూల పరిస్థితి ఉందని చెప్పలేమని, నగరాల్లో మధ్యతరగతి, యువతలో కొత్త రాజకీయ మార్పులపై ఆసక్తి ఉందని , సరైన వ్యూహంతో, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి, సమర్థ నాయకత్వాన్ని ముందుకు తెచ్చినట్లయితే కాంగ్రెస్ పార్టీకి అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా స్థానిక స్థాయిలో బలమైన క్యాడర్ నిర్మాణం అత్యవసరమని, వార్డు స్థాయిలో నాయకత్వాన్ని పెంపొందించడం, ప్రజల సమస్యలను దగ్గరగా పరిష్కరించడం వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ చురుకుదనం చూపాలని , అప్పుడే మూడు కార్పొరేషన్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ ఇవ్వగలుగుతుంది. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తే, హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి వెంటనే గెలుపు సులభం కాదు, కానీ సరైన ప్రణాళికతో ముందుకు సాగితే, భవిష్యత్తులో తన స్థానం బలోపేతం చేసుకునే అవకాశం ఉందని, ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం, హామీల అమలులో స్పష్టత చూపడం వంటి అంశాలు కీలకం అంటున్న విశ్లేషకులు. మొత్తంగా చూస్తే, మూడు కార్పొరేషన్లలో కాంగ్రెస్ క్యాడర్ పెరగడానికి అవకాశాలు ఉన్నప్పటికీ, అది సవాళ్లతో కూడుకున్న ప్రక్రియ అని, ప్రజలు ఎవరిని నమ్ముతారన్నది వారి అనుభవాలపై ఆధారపడి ఉంటుందని, అభివృద్ధి, పారదర్శకత, విశ్వసనీయత ఈ మూడు అంశాల్లో మెరుగైన పనితీరు చూపగలిగిన పార్టీకి హైదరాబాద్‌లో భవిష్యత్తు ఉంటుందని నిపుణులు అంటున్నారు.

# ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి,దీవకొండ, బండి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో భేటీ

**– తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాసిన లేఖను మంత్రికి అందజేసిన ఎంపీలు**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దక్షిణ మధ్య రైల్వేలో (ఎస్సీఆర్) కొనసాగుతున్న పునర్వ్యవస్థీకరణ, దక్షిణ తీర రైల్వే కార్యాచరణ నేపథ్యంలో తెలంగాణలోని కాజీపేట ప్రధాన కేంద్రంగా ఒక కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా బీఆర్ఎస్ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు విజ్ఞప్తి చేసింది.ప్రస్తుత పునర్వ్యవస్థీకరణ, కొన్ని విభాగాలను పునఃపంపిణీ చేస్తున్నప్పటికీ, సికింద్రాబాద్ డివిజన్‌పై అసాధారణమైన అధిక నిర్వహణ భారాన్ని పడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.రామారావు పేర్కొన్నారు.ఈ మేరకు కేటీఆర్ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు రాసిన లేఖను బుధవారం సాయంత్రం ఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు రైల్వే మంత్రికి అందజేశారు.తాజా పునర్నిర్మాణ గణాంకాల ప్రకారం, ఈ డివిజన్ 2755 ట్రాక్ కిలోమీటర్ల పరిధిలో ఉందని, వాడి–రాయచూర్ డబుల్ లైన్ సెక్షన్, విష్ణుపురం–బీబీనగర్ డబుల్ లైన్ సెక్షన్స్ చేర్చడంతో, మొత్తం సుమారుగా 3150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నదని లేఖలో పేర్కొన్నారు.ఈ స్థాయి భారతీయ రైల్వే డివిజన్లన్నింటిలో కనిపించే సమర్థవంతమైన పరిపాలనా పరిధిని గణనీయంగా మించిపోయిందన్నారు.దక్షిణ తీర రైల్వే పరిధిలోని విజయవాడ, గుంతకల్ వంటి డివిజన్లు సుమారు 2200 కిలోమీటర్ల ట్రాక్‌ను నిర్వహిస్తుండగా, గుంటూరు డివిజన్ 900 కిలోమీటర్ల లోపే ఉందన్నారు.ఈ అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తుందని, పరిమాణం, సంక్లిష్టత, ట్రాఫిక్ సాంద్రత పరంగా సికింద్రాబాద్ డివిజన్ ఒక ప్రత్యేకమైనదిగా నిలుస్తుందని కేటీఆర్ తన లేఖ ద్వారా మంత్రి దృష్టికి తెచ్చారు.ఈ నేపథ్యంలో, కాజీపేట డివిజన్ ఏర్పాటు చేయడం తార్కికంగానూ, అవసరంగానూ ఉందని ఆయన వివరించారు. ప్రతిపాదిత అధికార పరిధిలో ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న కాజీపేట్ – బల్హార్షా,పెద్దపల్లి –నిజామాబాద్,కాజీపేట – ఎర్రుపాలెం,డోర్నకల్ – మణుగూరు –సత్తుపల్లి,మోటమర్రి – విష్ణుపురం,కాజీపేట – వంగపల్లి మార్గాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ విభాగాలు సమిష్టిగా, స్థిరపడిన డివిజనల్ నిబంధనలకు అనుగుణంగా సుమారు 1500–2000 కిలోమీటర్ల ట్రాక్ పరిమాణంతో ఒక పొందికైన, అధిక సాంద్రత గల రైల్వే నెట్‌వర్క్‌ను ఏర్పరుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.ఈ కింది ప్రతిపాదనలను పునఃపరిశీలించవలసిందిగా ఆయన రైల్వే మంత్రిని కోరారు.వీటిలో పెద్దపల్లి–నిజామాబాద్ సెక్షన్‌కు ఉన్న భౌగోళిక కొనసాగింపు, కార్యాచరణ అనుసంధానాన్ని దృష్టిలో ఉంచుకుని, దానిని హైదరాబాద్ డివిజన్‌కు బదిలీ చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకుని, ప్రతిపాదిత కాజీపేట డివిజన్‌కు తిరిగి కేటాయించవచ్చున్నారు. లాతూర్ రోడ్–పార్లీ వైజనాథ్ సెక్షన్‌ను నాందేడ్ డివిజన్‌కు మార్చే ప్రతిపాదనను పునఃపరిశీలించి, కార్యాచరణ సామర్థ్యాన్ని కాపాడటానికి ఆ సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.డివిజనల్ ప్రధాన కార్యాలయంగా పనిచేయడానికి కాజీపేట ప్రత్యేకమైన స్థానంలో ఉందని తెలిపారు.ఇది ప్రధాన రహదారుల కూడలిలో ఉండటంతో పాటు ఇటీవల బల్హార్షా, విజయవాడ వైపు ట్రిపుల్ లైన్ల నిర్మాణం పూర్తి కావడం, సికింద్రాబాద్– కాజీపేట మధ్య క్వాడ్రుపుల్ లైన్ మంజూరవడం వంటి గణనీయమైన మౌలిక సదుపాయాల పెంపుదలకు సాక్ష్యంగా నిలిచిందని లేఖ ద్వారా మంత్రి వైష్ణవ్ కు కేటీఆర్ వివరించారు.ఈ పరిణామాలు ఈ ప్రాంతాన్ని అధిక సామర్థ్యం గల రైలు మార్గంగా మార్చాయని,అంతేకాకుండా, కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్‌ను స్థాపించడం, మహబూబాబాద్‌లో ఆర్‌ఓహెచ్ షెడ్, లోకోమోటివ్ నిర్వహణ సౌకర్యాలను అభివృద్ధి చేయడం వంటివి జాతీయ రైల్వే నెట్‌వర్క్‌లో ఈ ప్రాంతం పెరుగుతున్న వ్యూహాత్మక ప్రాముఖ్యతను తెలుపుతున్నాయన్నారు.ప్రతిపాదిత కాజీపేట డివిజన్ ప్రధానంగా సింగరేణి ప్రాంతం నుండి బొగ్గు, విద్యుత్ రంగ ముడిసరుకులు, సిమెంట్, ఎరువులు, ఆహార ధాన్యాలతో సహా అధిక సరుకు రవాణా జరిగే మార్గాలను నిర్వహిస్తుందని తెలిపారు.ప్రస్తుతం ఉన్న అనేక డివిజన్‌లతో పోలిస్తే ఈ విభాగాలలో రాబడి సామర్థ్యం, లోడింగ్ సాంద్రత గణనీయంగా ఎక్కువగా ఉన్నందున, ప్రత్యేక పరిపాలనా పర్యవేక్షణ అవసరమని కేటీఆర్ రైల్వే మంత్రికి సూచించారు.కార్యాచరణ పరంగా చూస్తే, ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్‌లోనే ఇటువంటి అధిక రద్దీ మార్గాలు కేంద్రీకృతమై ఉండటం వల్ల పరిపాలనాపరమైన భారం పెరగడం, నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం, నిర్వహణ, భద్రతా పర్యవేక్షణలో సవాళ్లు ఎదురవుతున్నాయని చెప్పారు. కాజీపేట డివిజన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా నియంత్రణను వికేంద్రీకరించి, మరింత చురుకైన నిర్వహణను సాధ్యం చేసి ఈ సమస్యలను పరిష్కరించవచ్చని మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సలహానిచ్చారు.కార్యాచరణ సామర్థ్యానికి అతీతంగా, ఈ ప్రతిపాదన బలమైన ప్రాంతీయ అభివృద్ధి ప్రయోజనాలను కలిగి ఉందన్నారు. కాజీపేటలో డివిజనల్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయడం ఉత్తర, తూర్పు తెలంగాణలో ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమై సేవల పంపిణీని మెరుగుపరిచి, సమతుల్య ప్రాంతీయ వృద్ధికి దోహదపడుతుందన్న అంశాలను కేటీఆర్ మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.కార్యాచరణ సామర్థ్యం, ఆర్థిక సాధ్యాసాధ్యాలు, మౌలిక సదుపాయాల సంసిద్ధత, ప్రాంతీయాభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతిపాదిత అధికార పరిధి, అవసరమైన సర్దుబాట్లతో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటును ఆమోదించవలసిందిగా మంత్రికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.ఈ చర్య తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూనే, భారతీయ రైల్వే సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని తాను విశ్వసిస్తున్నానని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

# మహిళలపై ఆగని వేధింపులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో ఒక యూట్యూబ్ ప్రేమించమని వేధించి చివరికి పెళ్లి చేసుకొని అత్తమామలు భర్త గర్భిణీ అని చూడకుండా దారుణంగా హత్య చేయడం జరిగింది.

మరికొందరు రెండో పెళ్లి చేసుకొని అంతటి భార్యకు చెప్పకుండా వేధింపులు గురి చేయటం వల్ల పిల్లలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వరకట్న వేధింపులకు గురి చేయటం కాకుండా నిలదీసిన అత్తమామలపై దాడి చేసి వారి మరణానికి కారణం అవుతున్నారు. కొందరు ఉపాధ్యాయులు చిన్నారులను చూడకుండా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో ఇటువంటి సంఘటన లు చాలాచోట్ల పునరావృతం అవుతున్నాయి. ఒక లెక్చరర్ స్టడీ స్టడీమెటీరియర్ ఇప్పిస్తానని ఇంటికి రప్పించుకుని లైంగిక దాడికి పాల్పడ్డాడు. భార్య భర్తలు ఇద్దరు బయటి పనులకు వెళుతూ తమ పిల్లలకు రక్షణగా ఉండమని బంధువులకు చెప్పి పెడితే చిన్న పిల్లల్ని పై లైంగిక దాడి చేసి వారి తల్లిదండ్రులకు ఎక్కడ చెబుతారని హతమార్చిన సంఘటనలు ఎక్కువ అవుతున్నాయి. ప్రేమ పేరుతో వంచన చేసి లైంగికంగా వాడుకొని మొహం చాటు వేస్తూ రెండో పెళ్లికి సిద్ధమవుతున్న ప్రబుద్ధులు కూడా ఉన్నారు. వారి ఇంటి ముందు ధర్నాలు చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఒకవేళ తీసుకున్న వారికి కట్న వేధింపులు ఎదురవుతున్నాయి. ఇటీవల కాలంలో అత్యంత దారుణమైన విషయం కొందరు బాలురు స్కూల్ స్థాయిలో చదివే వారు టీనేజ్ కూడా నిండని వారు అభం శుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడులు చేస్తున్నారు. బాల్య దశ నుండే కొన్ని అశ్లీల ఛానల్ లో ప్రభావం వల్ల చిన్నతనం లోని చెడు అలవాట్లకు ప్రభావితులై ఇటువంటి పాడు పనులకు పాల్పడుతున్నారు. కొందరైతే బాలికను కిడ్నాప్ చేసి అత్యంత దారుణంగా అత్యాచారం చేసి చంపి వేయటం లేదా బ్యాట్మెంట్ చేయడం జరుగుతోంది.

కొందరు పోకిరిలు ఉద్యోగుల మహిళల ట్రాప్ చేసి వారిని పెళ్లి చేసుకొని వేధింపులకు గురి చేయటం కొన్నిచోట్ల జరుగుతోంది. ఒంటరిగా ఉన్న మహిళలు భర్త నుండి విడిపోయిన భర్త చనిపోయిన వారిని టార్గెట్ చేసి లైంగికంగా శారీరకంగా వేధిస్తున్నారు. ప్రేమ పేరుతో వేధిస్తూ ప్రేమించకుంటే దాడులు చేస్తున్న సంఘటన కూడా ఉన్నాయి.

కఠినమైన శిక్షలు లేకపోవటం వలన రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. కొన్ని రాష్ట్రాలలో కఠినంగా వ్యవహరిస్తున్నారు మహిళలపై అత్యాచారం చేసిన వారిపై ఎన్కౌంటర్ చేస్తున్నారు. చట్టాలు కఠినంగా ఉన్నప్పుడే వీటిని నివారించ గలుగుతాం మహిళలకు రక్షణ కల్పించిన వారం అవుతాం అవుతాం.మహిళలు కూడా దీనికి అతీతులు కారు.

కొందరు మహిళలు పెళ్లి చేసుకొని గతంలో ప్రేమ వ్యవహారాలు నడిపి అది మరువలేక భర్తలను హత్య చేస్తున్నారు. కొంతమంది తెలియని ఆకర్షణలకు గురై అనైతిక సంబంధాలు సహజీవన పేరిట సంబంధాలు ఏర్పరచుకొని భర్తలను పిల్లలను. దారుణంగా హత్య చేసిన సంఘటనలు ఎదురవుతున్నాయి.

కొందరు మోసపోవడమే కాక భర్తను మోసం చేసిన వారు రెంటికి చెడ్డ రేవడిగా చివరకు ఆత్మహత్యలు పాల్పడిన సంఘటన కూడా ఉన్నాయి. పెళ్లి పేరిట కొందరు యువతులు ముగ్గులోకి దించి నగలతో డబ్బుతో కూడా ఊడాయించిన సంఘటనలు ఉన్నాయి. కొందరు మహిళలు నిత్య పెళ్లికూతురు అవతారం ఎత్తి ఒకరికి తెలియకుండా ఒకరిని పెళ్లి చేసుకుని డబ్బు ధస్కంతో కూడా ఇస్తున్నారు. ఇటీవల ఇటువంటి నిత్య పెళ్లికూతుళ్లను అరెస్టు చేసిన సంఘటన కూడా ఉన్నాయి.

నిత్య పెళ్లి కూతుర్లు నిత్య పెళ్లి కొడుకులు మాట్రిమోనియం తప్పుడు సంపాదించడం ఇచ్చి వివాహం చేసుకొని సంఘటనలు ఉన్నాయి.

వీరి పట్ల మ్యాట్రిమోనియం వారు కూడా అప్రమత్తంగా ఉండాలని కొందరు కోరుతున్నారు. మరో విచిత్రం ఏమిటంటే కొందరు యువకులు ఆదర్శం వివాహం పేరిట హిజ్రాలను పెళ్లి చేసుకొని డబ్బులను నగలను జల్సాలకు వాడుకొని వారిని వదిలించు కోవాలని చూస్తున్నారు. వీరిపై కూడా అప్రమత్తంగా ఉండాలి. మోసా లు అత్యాచారాలకు అమానుషాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి శిక్షలు త్వరితగతన విధించాలి అప్పుడే సమాజంలో మార్పు రాగలరు దీనికి ఎవ్వరు అతీతులు కాకూడదు.

# జర్నలిస్టులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



వేములవాడ, ఏప్రిల్ 01:జర్నలిస్టులు తమ హక్కు లను సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవ స్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరుకాపు భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విరోచిత పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, ఈ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర



వివక్ష చూపుతుందని అన్నారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జర్నలిస్టులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇండ్లు ఇండ్లస్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్ వంటి డిమాండ్ల సాధనకై జర్నలిస్టులు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో–కన్వీనర్ కుడితాడు బాపురావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుక రవి అధ్యక్షత వహించగా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, వేములవాడ కన్వీనర్ బిక్షపతి, కొప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వేములవాడ కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష పదవికి కొప్పుల ప్రసాద్, బొప్ప బిక్షపతి పోటీ పడగా జరిగిన రహస్య బ్యాలెట్ ఓటింగ్ లో అధ్యక్షునిగా బొప్ప బిక్షపతి (ప్రజా జ్యోతి) గెలుపొందారు. కార్యదర్శిగా గొల్లపల్లి వేణు (ఇంద్రప్రభ), ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్, కోశాధికారిగా సాహెద్ పాషా, జాయింట్ సెక్రెటరీలుగా ఏం సంజీవ్, చింతల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నడిగట్ల మధు, చక్రహరి దేవేందర్ రాజ, నడికట్ల బిక్షపతి, బోడ్ల భరత్ బాబు, కొమురవెల్లి మునిష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను, ఎన్నికైన వేములవాడ కమిటీ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

